జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 27, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## విశాఖ, నెల్లూరు జిల్లాల్లో పరిశ్రమలు పెడతాం

- సీఎంని కలిసిన పారిశ్రామిక వేత్తలు



అమరావతి, మహానాడు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పారిశ్రామికవేత్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీలోని విశాఖపట్టణంతో పాటు నెల్లూరు జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కంపెనీల కార్యకలాపాలు, ఏర్పాటు చేసే పరిశ్రమలు, స్థానికంగా లభించే ఉపాధి వివరాలను సీఎంకి వివరించారు.

సీఎం చంద్రబాబు నాయుడిని కలిసిన వారిలో మెడిటాబ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ మితేష్ పటేల్, ఎప్.సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ఎప్.సీ పటేల్, మోలెక్యుర్ కాటలిస్ట్ కంపెనీ సీఈఓ వెంకట బలగాని, డైరెక్టర్ డాక్టర్ భరత లక్ష్మి ఉన్నారు.

# కూటమిలోనూ సీఐలకు 'కమ్మ'టి షాకులు

( మార్తి సుబ్రహ్మణ్యం)

- అమరావతి, రాపూరు సీఐలపై వీఆర్ వేటు
- ఇద్దరూ కమ్మ సామాజికవర్గ అధికారులే
- అమరావతి సీఐ శ్రీనివాస్‌కు జగన్ జమానాలో నాలుగేళ్లు నో పోస్టింగ్
- చివరి ఏడాదిలో లూప్‌లైన్ పోస్టింగ్
- దళితులను వేధించాలన్న పెదకూరపాడు ప్రముఖుడి ఆదేశాలు పాటించని సీఐ శ్రీనివాస్
- అమరావతికి చెడ్డపేరు వస్తుందని చెప్పినా వినని పెదకూరపాడు టీడీపీ కీలకనేత
- చివరకు శ్రీనివాస్‌ను బదిలీ చేయించిన వైనం
- వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణకు తెలియకుండానే సీఐకి వీఆర్ ఆదేశాలు
- జగన్ జమానాలో క్వార్డ్ తప్పుకున్న పులివెందుల అమర్‌నాథ్ రెడ్డికే మళ్లీ పెత్తనం
- పులివెందుల బ్యాచ్‌ను లాకప్‌లో వేసిన సీఐ విజయకృష్ణ
- వారిని విడిచిపెట్టకపోతే ట్రాన్స్‌ఫర్ చేయిస్తానన్న 'నెల్లూరు బెట్టింగ్ రాజా' బెదిరింపు
- 'బెట్టింగ్ రాజా' చెప్పినా వినకపోవడంతో హర్టయిన నెల్లూరు పెద్దారెడ్డి ఫ్యామిలీ
- నెల్లూరు జిల్లాలో ఇంకా 'రూప్'తెర.. మస్తానా!
- అక్కడ ఆయన చెప్పిందే వేదం
- గంటలోనే విజయకృష్ణ వీఆర్ ఆదేశాలు
- రగలిపోతున్న వెంకటగిరి టీడీపీ ఎమ్మెల్యే రామకృష్ణ
- ఇప్పటికే మైకా తవ్వకాలపై నెల్లూరు పెద్దారెడ్డి పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్న వైనం
- మీడియాలో వచ్చినా పట్టించుకోని నాయకత్వ వైఖరిపై ఆగ్రహం
- సీఎంతో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్న ఎమ్మెల్యే
- కూటమి జమానాలోనూ న్యాయం జరగడం లేదంటూ ఇప్పటికే సోషల్‌మీడియాలో కమ్మ వర్గం పోస్టింగులు
- చొక్కాలు చింపుకోకుండా మీ పనులు మీరు చేసుకోండంటూ హితోక్తులు
- ఆ నేపథ్యంలోనే ఇద్దరు కమ్మ సీఐలను వీఆర్‌కు పంపుతూ ఆదేశాలు
- కమ్మ సంఘాలు నిద్రపోతున్నాయా అంటూ కమ్మ యూత్ ఆగ్రహం
- ఐజీ తీరుపై టీడీపీ సీనియర్ల పెదవి విరుపు





జగన్ ఐదేళ్ల జమానాలో కమ్మ వర్గం ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోయిందన్నది బహిరంగం. ప్రధానంగా చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్న కాలంలో పనిచేసిన కమ్మ వర్గానికి చెందిన పోలీసు అధికారులు అనుభవించిన మానసిక వేదన వర్ణనాతీతం. చివరకు డీజీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకే.. రిటైరన రోజున పోస్టింగు ఇచ్చిన శాడిస్టు పాలనపై తిరుగుబాటు చేసిన ఆయనకే, ఇప్పటివరకూ దిక్కు లేని దుస్థితి. పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు అన్నీ తానై భుజాన వేసుకుని పనిచేసిన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్‌కే దిక్కు లేని పరిస్థితి. సుదీర్ఘకాలం చంద్రబాబు వద్ద పీఎస్‌గా పనిచేసిన శ్రీనివాస్‌ను.. జగన్ సర్కారు విదేశాలకు పారిపోయేంతగా తరిమివేసినా, ఆయనకు ఇప్పటివరకూ న్యాయం చేయని వైనం. ఏబీ వెంకటేశ్వరరావు, టిడి జనార్దన రావు, శ్రీనివాస్ ముగ్గురూ కమ్మవారే కావడం విచిత్రం!

వందలమంది కమ్మ సీఐ, డీఎస్పీలకు పోస్టింగులు ఇవ్వకుండా వీఆర్‌లో పెట్టిన దారుణాలకు.. కూటమి పాలనలోనయినా మోక్షం లభిస్తుందనుకుంటే, అదీ ఎండమావే అయింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, చివరకు.. కమ్మ ఎమ్మెల్యేలు సైతం కమ్మ సీఐ, డీఎస్పీలు మాకొద్దని తిరస్కరించిన విషాదం. ఆ విషాదాన్ని 'మహానాడు' వెలుగులోకి తెచ్చిన తర్వాతనే, కమ్మ పోలీసు అధికారులకు పోస్టింగులు దక్కిన వాస్తవం. ఇప్పుడు మళ్లీ అదే విషాదం.







తాజాగా ఒకే రోజు ఇద్దరు కమ్మ వర్గానికి చెందిన సీఐలను, గుంటూరు రేంజ్ ఐజీ వీఆర్‌కు పంపిన వైనం, ఆ సామాజిక వర్గంలో చర్చనీయాంశంగా మారింది. గత పదిరోజుల నుంచీ టీడీపీ సోషల్ మీడియాలో, ఒక ఆసక్తికరమైన పోస్టింగ్ వైరల్ అవుతోంది. "మీరు కులాభిమానంతో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు చేసిన త్యాగం చాలు. ఇప్పుడు పార్టీ మునుపటి మాదిరిగానే లేదు. ఇది అప్పటి పార్టీకాదు. తరం మారింది. ఆలోచనలు మారాయి. ఇప్పుడు అధికారం వచ్చింది కాబట్టి, 7 శాతం ఉన్న మనం వారికి అవసరం లేదట. ఎన్నికల ముందు ఇదే 7 శాతం ఉన్న మనం అవసరమయింది. బాబుగారిని జైల్లో ఉన్నప్పుడు దేశ, విదేశాల్లో రోడ్డెక్కింది మన మే. మిగిలిన కులాలు ఏమన్నా లెక్కచేయకుండా ఆందోళనలు నిర్వహించాం. ఎన్నికల్లో విదేశాల నుంచి వచ్చి మన డబ్బు ఖర్చు పెట్టుకుని మరీ పనిచేశాం. వచ్చిన విరాళాల్లో మనదే సింహభాగం. అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లకు మనం భారమయ్యాం. శత్రువులే మిత్రులయ్యారు కాబట్టి.. ఇకపై మన సేవకు వారికి అవసరం లేదు.

కాబట్టి ఇకపై మీరు ఎవరి పనులు వారు చేసుకోండి. పార్టీ కోసం చొక్కాలు చింపేసుకోకండి. మీ వ్యాపారాలు మీరు చేసుకోండి. మీ ఉద్యోగాలు మీరు చేసుకోండి. వాళ్లలో మార్పు వచ్చినప్పుడే పనిచేద్దాం. పవన్ కల్యాణ్‌ను కాపులు సొంతం చేసుకున్నారు కాబట్టే జనసేన అన్ని సీట్లలో గెలిచింది. అంతకుముందు సింగిల్‌గా పోటీ చేసిన జనసేనకు వచ్చిన సీట్లు–ఓట్లు ఎన్ని? ఇప్పుడు వచ్చిన సీట్లు–ఓట్లు ఎన్ని" అంటూ .. సోషల్‌మీడియాలో కమ్మ వర్గ నేతలు పెట్టిన పోస్టింగ్ ఒకటి, కమ్మ సామాజికవర్గంలో పునరాలోచనకు కారణమవుతోంది.

ఈ నేపథ్యంలో గుంటూరు రేంజ్‌కు చెందిన ఇద్దరు కమ్మ సీఐలను అకారణంగా వీఆర్‌కు పంపడంపై, ఆ వర్గంలో కోపం కట్టలు తెంచుకుంటోంది. అయితే వీరిలో ఒకరు రెడ్డి ఎమ్మెల్యే బాధితుడయితే.. మరొకరు కమ్మ ఎమ్మెల్యే బాధితుడు కావడమే ఇక్కడ విశేషం. అయితే కమ్మ వర్గ అధికారులకు అన్యాయం జరిగితే, దానిని పరిష్కరించకుండా కమ్మ సంఘాలు నిద్రపోతున్నాయా? పైరవీలలో బిజీగా ఉన్నాయా అని కమ్మ యూత్ సంఘాలు సోషల్‌మీడియా వేదికగా విరుచుకుపడుతున్నాయి.

పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి సీఐ మాకినేని శ్రీనివాస్‌ను, హటాత్తుగా వీఆర్‌కు పంపుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి. నిజానికి జగన్ జమానాలో గుంటూరు రేంజ్‌కు సంబంధించి, ఎలాంటి పోస్టింగు లేకుండా నాలుగేళ్లు వీఆర్‌లో ఉన్న ఏకైక కమ్మ వర్గ అధికారి శ్రీనివాస్ ఒక్కరే. అలాంటి అధికారికి అమరావతిలో పోస్టింగ్ ఇచ్చిన కొద్ది నెలలకే మళ్లీ వీఆర్‌లో పంపడం మిగతా.. 2లో



## జనగణనలో కులగణన కూడా చేపట్టాలి

- నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా చూడాలి
- బెల్లామ్‌లో జరిగిన సిడబ్ల్యూసి సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదన.. సిడబ్ల్యుసి తీర్మానం
- జనగణనలో కులగణన చేయాలని సీఎం రేవంత్ ప్రతిపాదనకు ఆమోదం

బెల్లామ్: దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయని, జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రాలలో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుందని, అందువల్ల ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచించాలని అన్నారు. నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం మిగతా.. 2లో



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

న్యూఢిల్లీ, మహానాడు: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. అస్వస్థతతో గురువారం సాయంత్రం ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన ఆయనకు అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎయిమ్స్ ప్రకటన విడుదల చేసింది. పలువురు ప్రముఖులు ఎయిమ్స్‌కు చేరుకున్నారు.

మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహా రావు మిగతా.. 2లో



## సినిమా పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉప సంఘం

- పరిశ్రమ కూడా ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలి
- హాలీవుడ్,బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు
- ప్రభుత్వం, సినిమా పరిశ్రమకు అనుసంధానకర్తగా ఉండేందుకు దిల్ రాజును ఎఫ్ డిసి చైర్మన్ గా నియమించాం
- ఐటీ, ఫార్మాతో పాటుగా మాకు సినిమా పరిశ్రమ కూడా అంతే ముఖ్యం.
- సినిమా పరిశ్రమ ముఖ్యుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు: 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. తెలుగు సినిమా పరిశ్రమకు ఒక బ్రాండ్ క్రియేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. పరిశ్రమ బాగుండాలని కోరుకున్నాం. ఐటీ, ఫార్మా తో మాకు సినిమా పరిశ్రమ కూడా ముఖ్యం. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును ఏర్పాటు చేశాం. ప్రభుత్వం, సినిమా పరిశ్రమకు అనుసంధానకర్తగా ఉండేందుకు దిల్ రాజును ఎఫ్ డిసి చైర్మన్ గా నియమించాం. సినిమా పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తున్నాం. పరిశ్రమ కూడా ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. తెలంగాణలో ఎక్కడైనా షూటింగ్ చేసుకుని హైదరాబాద్ కు రెండు గంటలల్లో రావొచ్చు. తెలంగాణలోని మిగతా.. 2లో

## వాజపేయిని మరిచిన బీజేపీ బాసులు

- తెలంగాణ పార్టీ ఆఫీసులో ఘనంగా వాజపేయి శతజయంతి వేడుక
- ర్యాలీ, రక్తదానశిబిరం, సభతో కమలంలో జోష్
- విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో కనిపించని వాజపేయి శత జయంతి సంబరాలు
- డివిజన్ స్థాయి నాయకులతో కానిచ్చేసిన కమలదళం
- ఎమ్మెల్యే సుజనా నగరంలోనే ఉన్నా ఆయనతో కార్యక్రమం నిర్వహించలేని నాయకత్వం
- తన నియోజకవర్గంలోనే రెండు కార్యక్రమాలు నిర్వహించుకున్న సుజనా
- పార్టీలో చేరికల కోసం రాజమండ్రి వెళ్లిన అధ్యక్షురాలు పురందీశ్వరి
- ఆ కార్యక్రమం విజయవాడలోనే ఎందుకు జరపలేదన్న నేతల ప్రశ్నలు
- విశాఖ సభకు వెళ్లిన సంఘటనా మంత్రి మధుకర్‌జీ
- ప్రముఖులతో వాజపేయి శత జయంతి వేడుక నిర్వహించలేని బీజేపీ నాయకత్వం
- నాగభూషణం సహా హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లిన ఏపీ బీజేపీ నేతలు
- బయటపడ్డ సమన్వయలోపం
- దిశానిర్దేశం లేని నాయకత్వంపై సీనియర్ల రుసరుసలు
- వాజపేయిని అనాధను చేశారన్న ఆగ్రహం

(సుబ్బు)

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకనేత అటల్ బిహారీ శత జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగాయి. దేశంకోసం ఆయన చేసిన నిస్వార్థ సేవలు స్మరిస్తూ, ప్రధాని మోదీ నుంచి.. రాష్టాలలో ఎమ్మెల్యేల వరకూ నివాళులు అర్పించారు. మిగతా.. 2లో





జైల్లో పెడతావా పెట్టుకో... ఉద్యోగాలు తీసేస్తావా తీసేసెయ్

3లో



పిచ్చి తుగ్లక్ చర్యల్లో జగన్ రెడ్డి మరో మైలురాయి దాటారు

3లో



ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

3లో



ఏపీని ఐటి హబ్‌గా మార్చే దిశగా మంత్రి నారా లోకేష్ అడుగులు

8లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 27, డిసెంబర్ 2024











## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి..)

ప్రధానిగా ఉన్న సమయంలో, ఆర్థిక మంత్రిగా పని చేశారు మన్మోహన్ సింగ్. ఆ సమయంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రపంచానికి భారత్ ఆర్థిక వ్యవస్థను ఓపెన్ చేశారు. యూపీఏ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా సేవలందించారు. ఆయన హయాంలో ఆర్థిక పరంగా భారత్ మంచి విజయాలు సాధించింది. దేశాన్ని సుదీర్ఘకాలం పాటు పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ సింగ్ ఒకరిగా నిలిచారు.









# కూటమిలోనూ సీఐలకు 'కమ్మ'టి షాకులు

(మొదటిపేజీ తరువాయి..)

పోలీసు శాఖలో చర్చనీ యాంశగా మారింది.

కృష్ణానదికి వరదలు వచ్చిన సందర్భంలో, ప్రజలకు ఆహారం సరఫరా చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రశంసలు అందుకున్న మాకినేని శ్రీనివాస్‌ను వీఆర్‌కు పంపడంపై, పోలీసు శాఖలో విస్మయం వ్యక్తమవుతోంది. వైకుంఠపురంలో గండిపడి వాటర్ లాక్ అయిన ఆందోళనకర పరిస్థితిలో, పడవల్లో ఆహారం తీసుకుని మూడురోజులు అక్కడే ఉన్న ఆయనను వీఆర్‌కు పంపడమే ఆశ్చర్యం.

అయితే పెదకూరపాడుకు చెందిన ఓ టీడీపీ కీలకనేత ఆదేశాలు పాటించకపోవడం వల్లే.. మాకినేని శ్రీనివాస్‌ను వీఆర్‌కు పంపించారన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. వైసీపీకి మద్దతుదారులైన ఎస్సీలను అరెస్టు చేసి, కొట్టాలన్న సదరు కీలక నేత ఆదే శాలను ఆ సీఐ వ్యతిరేకించడమే, ఆయన వీఆర్‌కు కారణమంటున్నారు. దళితులను అకారణంగా అరెస్టు చేస్తే.. తదనంతర పరిణామాలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయని, చట్టపరంగానే వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పినా, సదరు కీలక నేత అంగీకరించలేదని సమాచారం.

పైగా ఇసుక తవ్వకాలకు సంబంధించి చిన్ని అనే వ్యక్తికి అధికారికంగా అనుమతి వచ్చినప్పటికీ, పెదకూరపాడు కీలకనేత అనుచరులే ఇసుక వ్యాపారం చేస్తుండటం.. అది మీడియాలో రావడం.. దానిపై సీఎంఓ స్పందించి ఆగ్రహం వ్యక్తం చేయడంతో, వారిపై కేసులు నమోదు చేయడం సదరు కీలకనేతకు మింగుడుపడటం లేదట. పైగా పలు గ్రామాల్లో అనుమతి లేకుండానే రికార్డింగ్ డాన్సులు వేయిస్తున్నారు.

ఆ వీడియోలు సోషల్‌మీడియాలో రావడంతో, సీఐ మాకినేని శ్రీనివాస్ ఆ డాన్సు పార్టీలు జరగకుండా అడ్డుకోవడం కూడా, పెదకూరపాడు టీడీపీ కీలకనేతకు మింగుడుపడ కుండా మారింది. నిజానికి పెదకూరపాడులో సదరు టీడీపీ కీలకనేత వ్యవహారశైలితో, పోలీసులు నలిగిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పెదకూరపాడులో పనిచేయడం కత్తిమీద సాము అన్న భావన పోలీసు వర్గాల్లో స్థిరపడింది. ఆయనకు డబ్బు తప్ప, రాజకీయాల్లో అనుభవం లేకపోవడమే దానికి కారణమంటున్నారు.

ఇక నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గం రాపూరు సీఐ విజయకృష్ణ ను కూడా వీఆర్‌కు పంపడంపై, కమ్మ వర్గంలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అదే సామాజికవర్గానికి చెందిన వెంకటగిరి టీడీపీ ఎమ్మెల్యే రామకృష్ణకు సమాచారం ఇవ్వకుండానే, అక్కడ కమ్మ వర్గానికి చెందిన సీఐ విజయకృష్ణను వీఆర్‌కు పంపించడాన్ని ఎమ్మెల్యే రామకృష్ణ ప్రతిష్ఠగా తీసుకున్నారు. దీనిపై అమీతుమీ తేల్చుకునేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఆ మేరకు ఆయన సీఎం చంద్రబాబుతో భేటీ అయేందుకు సిద్ధవుతున్నట్లు తెలుస్తోంది.

వెంకటగిరి నియోజవర్గం సైదాపురం మండలం క్వార్జ్ గనులకు ప్రసిద్ధి. అయితే గత ఎన్నికల ముందు వైసీపీ నుంచి ఒక పెద్ద తలకాయతోపాటు, నెల్లూరు కార్పొరేషన్‌లో ఓ బెట్టింగ్ రాజా కూడా టీడీపీలో చేరారు. ఎన్నికల్లో గెలిచిన ఆ 'నెల్లూరు పెద్దారెడ్డి'.. తన అనుచరుడైన నెల్లూరు బెట్టింగ్ రాజాకు మైకా, క్వార్డ్ గనులు అప్పగించారట. ఆమేరకు నాలుగు క్వారీలు తీసుకున్న నెల్లూరు బెట్టింగ్ రాజా.. అక్కడి మైకా గనుల యజమానులతో భేటీ అయి, "మీ రాళ్లన్నీ నేను చెప్పిన రేటుకే నాకు ఇవ్వండి. లేకపోతే వ్యాపారం చేయవద్దు"ని నిర్మొహమాటంగా చెప్పారట. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నెల్లూరు పెద్దారెడ్డి అక్కడ ప్యాక్టరీ నిర్మించనున్నందున, తవ్వినదంతా నెల్లూరు పెద్దారెడ్డి ఫ్యాక్టరీకే తాము చెప్పిన రేటుకు ఇవ్వాలని ఆదేశించారట.

అంటే పెద్దారెడ్డిగారు ఫ్యాక్టరీ నిర్మించేంత వరకూ, సైదాపురంలోని మైకా గనుల యజమానులెవరూ వ్యాపారాలు చేయవదన్నమాట! అక్కడ మైకా గనుల వ్యాపారం చేసేవారిలో కమ్మ వ్యాపారులే ఎక్కువ. ఇది మీడియాలో ప్రముఖంగా వచ్చినప్పటికీ, ఇంకా నెల్లూరు పెద్దారెడ్డి గారు తన అనుచరుడైన నెల్లూరు కార్పొరేషన్ బెట్టింగ్ రాజాకే మైకా గనులపై పెత్తనం కొనసాగిస్తున్నారంటే.. పార్టీలో ఏం జరుగుతోంది? ఆర్థిక లావాదేవీల్లో ఎవరు ఎలా అంటకాగుతున్నారన్న దానిపై చర్చకు తెరలేచింది. మీడియాలో వచ్చినా పార్టీ-ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటే.. నెల్లూరు పెద్దారెడ్డితో 'పెద్దల బంధం' ఏ స్థాయిలో పెనవేసుకుపోయిందో స్పష్టమవుతోందని పార్టీ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.

కాగా జగన్ జమానాలో సైదాపురంలో అక్రమ మైనింగ్ వ్యవహారాలను, పులివెందులకు చెందిన అమర్నాథ్‌రెడ్డి అనే వ్యాపారి చూస్తున్నారు. విచిత్రంగా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా, అదే అమర్నాథ్‌రెడ్డి పెత్తనం చేయడాన్ని వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ సహించలేకపోయారట. దానితో తన నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ తవ్వకాలు-రవాణాను అడ్డుకోవాలని ఎమ్మెల్యే.. అక్కడి సీఐ విజయకృష్ణను ఆదేశించారట. దానితో రంగంలోకి దిగిన సీఐ విజయకృష్ణ.. అక్కడ పనులుచేస్తున్న పులివెందుల బ్యాచ్‌ను లాకప్‌లో వేశారట.

ఈ విషయం తెలిసిన నెల్లూరు బెట్టింగ్ రాజా సీఐకి ఫోన్ చేసి.. పులివెందుల బ్యాచ్‌ను విడుదల చేయకపోతే నిన్ను ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని బెదిరించారట. అయినా వినకపోవటంతో, వ్యవహారం కాస్తా నెల్లూరు పెద్దారెడ్డి ఫ్యామిలీకి చేరిందట. హర్టయిన నెల్లూరు పెద్దారెడ్డి ఫ్యామిలీ.. 'నెల్లూరు బెట్టింగ్ రాజా చెప్పినా వినవా? నీకు ఎక్కడా పోస్టింగ్ లేకుండా చేస్తా" అని హెచ్చరించారట. చెప్పినట్లుగానే గంటలో సీఐ విజయకృష్ణను వీఆర్‌లోకి పంపుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈవిధంగా కూటమి అధికారంలోకి వచ్చినా.. తమకు జరుగుతున్న అన్యాయం కొనసాగడంపై, కమ్మ వర్గం ఆగ్రహంతో రగిలిపోతోంది.

కాగా గుంటూరు రేంజ్ ఐజీ.. ఎమ్మెల్యేల సిఫార్సులకే తలొగ్గడంపై చాలాకాలం నుంచి చర్చ జరుగుతోంది. ఆయన క్షేత్రస్థాయి వాస్తవాలు తెలుసుకోకుండానే, ఎమ్మెల్యేలు చెప్పినవాటిపై రాజముద్ర వేయడంపై అటు కూటమిలోనూ అసంతృప్తి వ్యక్తమవుతోంది. 'ఐజీ వ్యక్తిగతంగా చాలామంచి అధికారి.

కానీ ఆయన ఎమ్మెల్యేలు చెప్పిన ప్రతిదానికీ ఆమోదముద్ర వేస్తున్నారు. గతంలో ఏ ఐజీ ఇలా వ్యవహరించలేదు' అని పార్టీ నేతలు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# వాజపేయిని మరిచిన బీజేపీ బాసులు

(మొదటిపేజీ తరువాయి..)

రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు విస్తృతస్థాయిలో నిర్వహించారు.

దేశంలోని అన్ని రాష్ట్ర బీజేపీ కార్యాలయాల్లో అటల్‌జీ సేవలు స్మరించుకుంటూ, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాటికి ఆయా రాష్ట్ర, కేంద్ర ప్రముఖులు హాజరయి కార్యకర్తల్లో స్ఫూర్తి నింపారు. హైదరాబాద్‌లో అయితే అటల్జీ కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించి, కార్యకర్తల్లో కదనోత్సాహం నింపారు. ప్రధానంగా కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ దళపతి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి కార్యకర్తలు భారీ స్థాయిలో హాజరయ్యారు. పార్టీ జెండాతో అగ్రనేతలు పార్టీ ఆఫీసు వరకూ ర్యాలీగా వెళ్లగా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముందుభాగాన ఉండి నడిపించిన ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

ఆ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో భారీసంఖ్యలో కార్యకర్తలు రక్తదానం చేశారు. తర్వాత కేంద్రమాజీ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ హాజరైన వాజపేయి సంస్మరణ సభకు వందలామంది కార్యకర్తలు హాజరయ్యారు. కిషర్‌రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్,ఈటలరాజేందర్ వంటి అగ్రనేతల ఉపన్యాసాలు కమలదళాలకు స్ఫూర్తినిచ్చాయి.

అయితే దేశంలోని అన్ని రాష్ట్ర పార్టీ కార్యాలయాలలో అటల్‌జీ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తే.. ఏపీలో మాత్రం అటల్‌బిహారీ వాజేపేయి అనాథగా మిగిలారు. డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలతో ఆయన పటానికి దీపం వెలిగించి.. "వాజపేయి శతజయంతి ఉత్సవం" అనే కార్యక్రమాన్ని మొక్కుబడిగా ముగించడం, సీనియర్ల ఆగ్రహానికి కారణమయింది.

నిజానికి అటల్జీ శతజయంతి కార్యక్రమాల షెడ్యూల్‌ను, జాతీయ పార్టీ నాయకత్వం ఏనాడో రాష్ట్ర పార్టీ కార్యాలయాలకు పంపింది. అంటే ఆరోజున కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నది ఆ సందేశ సారాంశం. మరి ఏపీ రాష్ట్ర నాయకత్వం అందుకు భిన్నంగా వ్యవహరించడం సీనియర్ల అసంతృప్తికి కారణమయింది. వాజపేయి శతజయంతి కార్యక్రమం గురించి ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, ఆ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రముఖులతో కార్యక్రమం రూపొందించుకోలేదంటే.. వాజపేయిపై పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఎంత చిత్తశద్ధి ఉందో అర్థమవుతోందని సీనియర్లు మండిపడుతున్నారు.

అయితే మండల స్థాయిలో కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని సందేశం పంపించారని, అందులో భాగంగా విజయవాడ పార్టీ రాష్ట్ర కార్యాలయ పరిధిలోని డివిజన్ నాయకులు, అక్కడ అటల్జీ కార్యక్రమం నిర్వహించారని పార్టీ నేతలు చెప్పడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ప్రధాని అటల్జీని ఒక డివిజన్‌కు పరిమితం చేసి, ఆయన పరువుతీశారని ఓ నాయకుడు మండిపడ్డారు. మండల స్థాయిలో కార్యక్రమాలు ఏర్పాటుచేసినప్పటికీ, రాష్ట్ర కార్యాలయంలో భారీ స్థాయిలో అటల్జీ కార్యక్రమం ఎందుకు ఏర్పాటుచేయలేకపోయారని సీనియర్లు నిలదీస్తున్నారు.

రాష్ట్ర అధ్యక్షురాలు పురందీశ్వరి తన రాజమండ్రి నియోజకవర్గంలో కార్యక్రమం ఏర్పాటుచేసుకున్నారు. ఆ వేదికపైనే విశాఖ డైరీ చైర్మన్, ఆయన సోదరిని బీజేపీలో చేర్చుకున్నారు. అంత వరకూ బాగానే ఉంది. అయితే ఆ కార్యక్రమమేదో.. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలోనే ఏర్పాటుచేసుకోవచ్చు కదా అని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. పోనీ అధ్యక్షురాలు రాలేని పక్షంలో, 8 మంది ఎమ్మెల్యేలు, అనకాపల్లి ఎంపి సీఎం రమేష్‌లో ఒకరితో పార్టీ ఆఫీసులో.. అటల్జీ శతజయంతి కార్యక్రమం నిర్వహించాలన్న ఆలోచన రా పోవడమే వింతగా ఉందని, సీనియర్లు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో అటల్జీ భారీ కార్యక్రమం నిర్వహించడం లేదని తెలియడంతో.. బీజేపీ రాష్ట్ర అధికార ముఖ్య ప్రతినిధి పాతూరి నాగభూషణం సహా పలువురు నాయకులు, హైదరాబాద్‌లో నిర్వహించిన అటల్జీ కార్యక్రమానికి హాజరవడం కొసమెరుపు.

## అధ్యక్షురాలు లేకపోతే కార్యక్రమాలు నిర్వహించరా?

"అటల్జీ కార్యక్రమాన్ని విజయవాడ ఎమ్మెల్యే సుజనా చౌదరి తన నియోజకవర్గంలో నిర్వహించారు. ఆ సందర్భంగా అటల్జీ విగ్రహావిష్కరణ, గ్రంధాలయంలో ఆయనకు నివాళులర్పించే కార్యక్రమం చేపట్టారు. సుజనా నగరంలో అందుబాటులోనే ఉన్నప్పుడు, ఆయనతో రాష్ట్ర కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించవచ్చు కదా? పోనీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అదే జిల్లాలో ఉన్నారు కదా? ఆయనతో అయినా కార్యక్రమం నిర్వహించాల్సింది. మంత్రి సత్యకుమార్ యాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సోమువీర్రాజు అందుబాటులోనే ఉన్నందున వారికయినా ముందస్తు సమాచారం ఇచ్చి, వారితో అటల్జీ కార్యక్రమం నిర్వహించాలన్న ముందుచూపు లేకపోవడమే ఆశ్చర్యం. దీన్నిబట్టి మిగిలిన పార్టీ ప్రముఖులెవరూ, రాష్ట్ర కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహించకూడదన్న నాయకత్వ భావన అర్థమవుతోంది. మొత్తానికి అందరూ కలసి అటల్జీని అనాథను చేశార"ని తూర్పు గోదావరికి చెందిన ఓ పార్టీ ప్రముఖుడు ఆవేదన వ్యక్తం చేశారు.



# జనగణనలో కులగణన కూడా చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

జరగకుండా, అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

చట్ట సభలలో మహిళ బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చిన నేపథ్యంలో ఆ బిల్లు పై మనం ఎక్కువగా ప్రచారం చేయాలని అన్నారు. బీజేపీ మహిళ బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయని ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. కులగణన తెలంగాణలో దేశంలోనే మార్గదర్శిగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణన లో దేశ వ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలని అన్నారు. ఈ విషయంలో సిడబ్ల్యుసి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించగా రేవంత్ రెడ్డి ప్రతిపాదనను సిడబ్ల్యుసి తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఆమోదించింది.

## కులగణనతో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు: టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సరిగ్గా వంద ఏళ్ల క్రితం ఇదే బెల్గామ్ లో మహాత్మా గాంధీని సిడబ్ల్యుసి ఏఐసీసీ అధ్యక్షులుగా ఎన్నుకున్నదని, తర్వాత ఆయన ఏ ఒక్క పదవి చేపట్టనున్న కూడా ప్రపంచ వ్యాప్తంగా గాంధీని ఆచరిస్తారని అందుకు ఆయన చెప్పిన సిద్ధాంతాలు, విధానాలే కారణమని అన్నారు.

రాహుల్ గాంధీ ఆలోచనలతో చేపట్టాలని నిర్ణయించిన కులగణన తో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ఇది దేశం అంత స్వాగతించాల్సిన అంశమని అన్నారు. కులాల పేరిట, మతాల పేరిట రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించి పాలిస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ కుటిల రాజకీయ ఎత్తుగడలకు కులగణన చెంపపెట్టు లాంటిదని అన్నారు.

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రారంభించిందని, తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ కులగణన అత్యంత పకడ్బందీగా అన్ని వర్గాల ఆలోచనలను స్వీకరించి ఒక అద్భుతమైన ప్రశ్నావళి రూపొందించి సర్వే చేయడం జరిగిందని, ఇప్పటికే 90 శాతం కులగణన పూర్తయిందని అన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని, చరిత్ర ను తిరగరాయలని చూస్తున్నదని, ఇలాంటి తరుణంలో దేశానికి సేవలు, త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీ చరిత్ర కారుల, త్యాగ పురుషుల జీవితాలను నేటి తరానికి వివరించాలని సూచించారు.

# సినిమా పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉప సంఘం

(మొదటిపేజీ తరువాయి..)


ఎకో టూరిజం, టెంపుల్ టూరిజాన్ని ప్రమోట్ చేయండి. ముంబైలో వాతావరణం కారణంగా బాలీవుడ్ అక్కడ స్థిరపడింది. కాస్మోపాలిటన్ సిటీల్లో హైదరాబాద్ బెస్ట్ సిటీ. హాలీవుడ్,బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు చేపడతాం. హైదరాబాద్ లో పెద్ద సదస్సు ఏర్పాటు చేసి ఇతర సినిమా పరిశ్రమలను ఆకట్టునే ప్రయత్నం చేస్తున్నాం. పరిశ్రమను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లడమే మా ఉద్దేశం. గంజాయి, డ్రగ్స్ తో పాటు సామాజిక అంశాలపైన సినిమా పరిశ్రమ ప్రచారం చేయాలి.





సినిమా పరిశ్రమ కు ఏది చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తాం. సినిమా పరిశ్రమను ప్రోత్సా హించడం మా ముఖ్య ఉద్దేశం. ముఖ్యమంత్రిగా చట్టాన్ని అమలు చేయాల్సిన భాధ్యత నాది. నాకు వ్యక్తిగత ఇష్టాయిష్టాలు లేవు. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం. మా ప్రభుత్వం పరిశ్రమకు ఎల్లప్పుడు అండగా ఉంటుంది. సినిమాలకు మా ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం ఇచ్చింది.

తెలుగు సినిమా పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా ఒక బ్రాండ్ క్రియేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. పరిశ్రమ బాగుండాలని కోరుకుంటున్నాం. ఐటీ, ఫార్మా తో పాటుగా మాకు సినిమా పరిశ్రమ కూడా అంతే ముఖ్యం. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం



లేదని తెలిసి గద్దర్ అవార్డును ఏర్పాటు చేశాం. సినిమా స్టూడియోలకు స్థలాలు, నిర్మాణాలు, నివాస స్థలాలు, ఫిల్మ్ నగర్, చిత్రపురి కాలనీ, కార్మికులకు ఇండ్లు, ఇతర సౌకర్యాలు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఇచ్చాయి.

ఆ వారసత్వాన్ని కొనసాగిస్తాం. మా ప్రభుత్వం సినిమా పరిశ్రమకు ఎల్లప్పుడు అండగా ఉంటుంది. సినిమా పరిశ్రమ కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తు పెట్టు కోవాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లో, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

3
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 27, డిసెంబర్ 2024

# పిచ్చి తుగ్లక్ చర్యల్లో జగన్ రెడ్డి మరో మైలురాయి దాటారు

- తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారు
- ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే
- సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి
- పీపీఏల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యాడు
- జగన్ హయాంలోనే ఏపీ జెన్కో సర్వనాశనం అయ్యింది
- రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారు
- నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు
- జగన్ హయాంలోనే వసూళ్లకు అనుమతి కోరిన డిస్కంలు
- వాయిదా వేస్తూ... కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**అమరావతి:** తుగ్లక్ చర్యల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మైలురాయిని దాటారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారు అనుకుంటే.. ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు.

2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కోల్పోనాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డికి అప్పగిస్తే... ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్ రెడ్డి విద్యుత్ లోటును సృష్టించినట్లు చెప్పారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి... 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ను రాష్ట్రం కోల్పోయేలా చేశారని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కో ను జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలు అనే పేరు చెప్పి విచ్చల విడిగా విజయసాయి రెడ్డి అండ్ కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి పునాది వేశారన్నారు.

యూనిట్ ధర రూ.5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్ ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుకు కేవలం జగన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు, స్వార్థ రాజకీయాలే కారణమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలిపారు.

అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోళ్లు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. YCP అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 2021-2022కి APERC ఆమోదించిన True- Up Charges రూ.3,082 కోట్లను జగన్ రెడ్డి హయాంలోనే వేసి ప్రజల రక్తం తాగారని విమర్శించారు.

తరువాత 2022-2023కి APERC ఆమోదించిన True- Up Charges రూ. 6,073 కోట్లను, 2023-2024 కి APERC ఆమోదించిన True- Up Charges రూ. 9,412 కోట్లను జగన్‌రెడ్డి హయాంలోనే ప్రజలపై విధించాల్సి ఉండగా... ఎన్నికల ముందు ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని వాయిదాల పర్వంతో కమిషన్ రద్దు అయ్యే వారం ముందు ఆమోదం తెలిపినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. జగన్ రెడ్డి గద్దె దిగినా గానీ ఆయన చేసిన పాపాల కారణంగా ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిపాదించిన విద్యుత్ చార్జీల పెంపు పై ఆ పార్టీ నాయకులు ధర్నాలు చేయాలని జగన్ పిలుపునివ్వడం తుగ్లక్ చర్య కాదా అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రశ్నించారు.

# జైల్లో పెడతావా పెట్టుకో... ఉద్యోగాలు తీసేస్తావా తీసేసెయ్

- బాబును గెలిపించామని ఉద్యోగులు బాధపడుతున్నారు
- ఎన్నికల ముందు జగన్ ఓటమికి కంకణం కట్టుకున్నారు
- నగరి వైఎస్ఆర్ కాంగ్రెస్ భవిష్యత్తు కార్యచరణపై సమీక్షలో మాజీ మంత్రి రోజా
- జగన్ బరువు 78 కేజీ లైతే, తన గుండె కూడా 78 కేజీలే
- ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి



**తిరుపతి:**

"జైల్లో పెడతావా పెట్టుకో. ఉద్యోగాలు తీసేస్తావా తీసేసెయ్. మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తుంది. వడ్డీతో సహా చెల్లిస్తాం. కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన పనిలేదు. కూటమి ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొడుతూ మనం జనం పక్షాన నిలబడ దాం. మళ్లీ మనమే వస్తున్నాం. ప్రజలు మనల్నే కోరుకుంటున్నారు" అని మాజీ మంత్రి రోజా అన్నారు. తిరుపతిలో జరిగిన నగరి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆమె కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

మా గురువు కరుణాకర్ రెడ్డి అధ్యక్షత నగరి మరింత నూతన ఉత్తేజం కలిగిస్తుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం వల్ల ఓడిపోయాము. ఎన్నికల ముందు అర చేతిలో వైకుంఠ చూపారు. ఆరునెలలకే నరకం చూపిస్తున్నారు. రాష్ట్రంలో జగన్ ఓడిపోయినందుకు ప్రజలు బాధపడుతున్నారు. జగన్ ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చిన జగన్ ఉన్నప్పుడు విధ్యదీవెన, రైతు రుణ మాఫీ. సంపద సృష్టిస్తా అన్న చంద్రబాబు నేడు అప్పులపై అప్పులు చేస్తున్నారు. ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ కావాలని నేడు బలంగా కోరుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం యువత, మహిళ, విద్యార్థులు మోసం చేసింది. పచ్చ డ్రెస్ వేసుకొని ఎన్నికల ముందు ఊదరగొట్టారు. నేడు నరకం చూపిస్తుంది కూటమి ప్రభుత్వం.

నాడు, నేడు ద్వారా స్కూల్స్ అద్భుతంగా మార్చారు. కానీ కూటమి ప్రభుత్వం వైన్ షాపులను అభివృద్ధి చేసింది. రాష్ట్రాన్ని మధ్యాంధ్ర ప్రదేశ్ గా చేస్తుంది కూటమి ప్రభుత్వం. జగన్ ఓడించే వరకు ఉద్యోగులు కంకణం కట్టుకున్నారు, నేడు ఎందుకు చంద్రబాబును గెలిపించామా అంటు బాధ పడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా భూమన కరుణాకర్ రెడ్డి అందరికి అండగా ఉన్నారు.

నియోజకవర్గంలో నేను, జిల్లాలో కరుణాకర్ రెడ్డి, రాష్ట్రంలో జగన్ మనకు అండగా ఉన్నారు. బిజినెస్ మెన్, ఫ్యామిలీ మెన్‌గా, పొలిటికల్ మెన్‌గా జగన్ విజయం సాధించారు. కూటమి ప్రభుత్వం భయభ్రాంతులకు భయపడకండి, రాబోయేది జగన్ ప్రభుత్వం. ఇప్పుడు ఎవరైతే ఇబ్బందులు పెట్టారో, వారికి వడ్డీతో సహా తిరిగి ఇచ్చేస్తాం.

విద్యుత్ బిల్లుపై రేపు నిరసన ఉంటుంది. జనవరి విద్యార్థులకు అండగా పోరాడాలి. పచ్చ చానల్స్ అబద్దాలు చెప్పడం ఇంకొటి ఉండదు. ప్రజల సమస్య, మహిళల సమస్య అందరికి తెలియచేయాలి.

## కూటమి బెదిరింపులకు బెదిరేది లేదు: ఎంపీ గురుమూర్తి

కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. కూటమి బెదిరింపులకు బెదిరేది లేదు. జగన్ కోసం పోరాడే వారికి సముచిత స్థానం, ప్రాధాన్యత ఉంటుంది. .మనమందరు ఒకరి ఒకరు తోడు కావాలి. ఏ ఒక్కరికి కష్టం వచ్చిన, కరుణాకర్ రెడ్డి అండగా మేము అండగా ఉంటాము.

## జగన్ విసిరిన ఫిరంగి రోజా: కరుణాకర్ రెడ్డి

తెలుగుదేశం, కూటమి ప్రభుత్వానికి జగన్ విసిరిన ఫిరంగి రోజా. జగన్ నాయకత్వం పార్టీని పూర్వవైభవాన్ని తీసుకురావడానికి నేడు మొదటి సర్వసభ్య సమావేశం. రోజా నగరికి రాజా లాంటిది. రోజా కొమ్మకే కాదు, పువ్వులు కూడా ముళ్లు ఉంటాయి. ప్రజాదరణ ఉన్న నాయకురాలు.

జగన్ మనసులో చెల్లిగా స్థిరపడ్డారు రోజా. రోజా ని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన భాధ్యతలు మీ పై ఉంది. నగరి అభివృద్ధి చేసింది, అందుకే రోజాని గెలిపించాలని కోరుతున్నాను. నగరి లో రోజాని బలోపేతం చేయాలని నన్ను ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా చేశారు.

ప్రపంచంలో ఎక్కడ జగన్ లాంటి వారు ఉండరు, అంతటి గొప్ప వ్యక్తి. జగన్ బరువు 78 కేజిలైతే, తన గుండె కూడా 78 కేజీలే. ఎవరో పనికిమాలిన వారి కింద పని చేయడం కంటే, ఉద్యమాల నుండి పుట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఉండటం మేలు. ఏ ఒక్క కార్యకర్తలో చిన్న భయం ఉన్న తొలగించుకోండి. కూటమి, తెలుగుదేశం పార్టీకి ఇక మనుగడ లేదు. రోజా అంటే నిప్పుల కొలిమి, రోజా అంటే వెలిగే సూర్యుడు. బాధ ఉండచ్చు. కానీ వంగి ఉండాల్సిన అవసరం లేదు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజనను

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ



**అమరావతి:** దేశవ్యాప్తంగా 2026-27 వరకు అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.

ఈ మేరకు గురువారం ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు,జాతీయ రహదారుల నిర్మాణం,మినరల్ బ్లాకుల వేలం,ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన అమలుకు సంబంధించి ప్రగతి అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి మాట్లాడుతూ.. సోలార్ రూఫ్‌టాప్ సామర్థ్యంలో వాటాను పెంచడానికి మరియు నివాస గృహాలు వారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సాధికారత కల్పించడానికి 29 ఫిబ్రవరి, 2024 న ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను భారత ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని రూ.75,021 కోట్ల వ్యయంతో 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ పథకాన్నిజాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (NPIA) మరియు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (SIA\T) అమలు చేస్తాయని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీ (డిస్కమ్‌లు లేదా పవర్,ఎనర్జీ డిపార్ట్‌మెంట్లు సందర్భానుసారంగా) రాష్ట్రం,యుటి స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (SIA)గా ఉంటాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ఈ పథకం కింద డిస్కమ్‌లు తమ సంబంధిత ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా నెట్ మీటర్ల లభ్యత సకాలంలో ఇన్‌స్టాలేషన్‌లను తనిఖీ చేయడం మరియు ప్రారంభించడం,వెండర్ రిజిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్,సోలారైజింగ్ కోసం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కన్వర్జెన్స్ వంటి అనేక సులభతరమైన అంశాలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈపథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి పెద్దఎత్తున ఈపథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఎలా పనిచేస్తుందంటే 2kW సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60% మరియు 2 నుండి 3 kW సామర్థ్యం మధ్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40% సబ్సిడీని అందిస్తుంది. సబ్సిడీని 3 కిలోవాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారు. ప్రస్తుత బెంచ్‌మార్క్ ధరల ప్రకారం, దీని అర్థం 1KW సిస్టమ్‌కు రూ.30,000, 2kW సిస్టమ్‌లకు రూ. 60,000 మరియు 3 KW లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు రూ.78,000 సబ్సిడీ లభిస్తుంది.

### సూర్య ఘర్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎవరు అర్హులు?

- దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి.
- సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇంటిని కలిగి ఉండాలి.
- ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి.
- సౌర ఫలకాల కోసం గృహస్థులు మరే ఇతర సబ్సిడీని పొంది ఉండకూడదు.
- పియం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన కోసం ఎలా దరఖాస్తు చేయాలి?

ముందుగా,ఆసక్తిగల వినియోగదారు జాతీయ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. రాష్ట్రాన్ని మరియు విద్యుత్ పంపిణీ సంస్థను ఎంచుకోవడం ద్వారా ఇది జరగాలి.నేషనల్ పోర్టల్ తగిన సిస్టమ్ సైజులు,బెనిఫిట్స్ కాలిక్యులేటర్,వెండర్ రేటింగ్ మొదలైన సంబంధిత సమాచారాన్ని అందించడం ద్వారా గృహాలకు సహాయం చేస్తుంది. వినియోగదారులు తాము ఇన్‌స్టాల్ చేసుకోవాలనుకుంటున్న రూఫ్ టాప్ సోలార్ యూనిట్‌ను వెండర్‌ను ఎంచుకోవచ్చు.

వీడియో సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ హైదరాబాదు నుండి వర్చువల్‌గా పాల్గొన్నారు. అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్థికశాఖ కార్యదర్శి జానకి,గనుల శాఖ కమిషనర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో కలిసిన వారి యోగక్షేమాలు తెలుసుకున్న జగన్

- వైఎస్సార్సీపీ శ్రేణులకు జగన్ భరోసా



**పులివెందుల:** భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్... కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు.



కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ.. ఎవరూ అధైర్యపడొద్దని, మంచి రోజులు వస్తాయని, సమస్యలు శాశ్వతం కాదంటూ భరోసా కల్పించారు. త్వరలోనే మన ప్రభుత్వం మళ్లీ వస్తుందని, అప్పుడు అందరికీ మంచి జరుగుతుందని చెప్పారు.

టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. కష్టాలు ఎల్లకాలం ఉండవని, ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు వైయస్ జగన్ సూచించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు వైయస్ జగన్ వద్ద వారి సమస్యలు విన్నవించుకున్నారు. వారి సమస్యలను ఆలకించిన ఆయన వారికి అన్నలా అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సూచించారు.

ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి మేలు ఒకటి కూడా జరగలేదని వచ్చిన వారంతా తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అన్ని వర్గాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైయస్ జగన్, వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలపై ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని ఆయన అన్నారు.

**హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలోం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథంని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యే లక్ష్మీ రెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ మంత్రులు దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి.**



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 27, డిసెంబర్ 2024

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం

# సినిమా టిక్కెట్ల పైన సెస్

- రైజింగ్ తెలంగాణ నినాదంతో ముందుకు వెళ్తున్నాం
- సమగ్ర కుటుంబ సర్వే, ఇలాంటి డ్రగ్స్ వంటి కార్యక్రమాల్లో సినీ పరిశ్రమ బాధ్యత పంచుకోవాలి
- సినీ పరిశ్రమకు ఏదైనా మేలు జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే
- సినీ పరిశ్రమ ముఖ్యుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్: రాష్ట్రంలో దాదాపు 55 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో 50 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటుండగా మరో 50% మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీన, మైనారిటీ, దళిత, విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం.

నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 119 నియోజక వర్గాల్లో సుమారు 200 కోట్ల పెట్టుబడితో ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుంది. ఒక్కో పాఠశాల పూర్తికి 20 నుంచి 25 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. దీనికోసం సినీ పరిశ్రమ నుంచి కొంత సెస్ రూపంలో ఆర్థిక వనరులు సమకూర్చాలని అనుకుంటున్నాం. ఇది ఒక నోబుల్ కాజ్ ఇందుకు సినీ పరిశ్రమ సహకరించాలని కోరారు.

సినీ అభిమానుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారు ఉన్నారు. వారి భవిష్యత్తు తెలంగాణ భవిష్యత్తుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. డ్రగ్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించి, ప్రత్యేకంగా నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. సినీ నటుల ప్రచారం ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు సామాజిక బాధ్యతలో భాగంగా సినీ పరిశ్రమ పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించాలని కోరారు. స్వాతంత్రం సాధించి 75 సంవత్సరాలు గడిచింది. రాష్ట్రంలోని సంపద ఈ సుదీర్ఘకాలంలో ఏ వర్గాలకు వెళ్ళింది అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుంది. ఈ సర్వే ద్వారా వచ్చే అంకెలు, సంఖ్యల ద్వారా రాష్ట్ర సంపదను ఏ వర్గాలకు పంచాలి అనేది నిర్ణయించనున్నాము. సామాజిక బాధ్యతలో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో సినీ నటులు వారి గొంతు వినిపించాలి, పాల్గొనాలని సూచించారు.

సినీ పరిశ్రమకు ఏదైనా మేలు జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే అని, ఆ వారసత్వాన్ని మా ప్రభుత్వం కొనసాగిస్తుందని సీఎం, డిప్యూటీ సీఎం తెలిపారు. సినీ స్టూడియోలకు, కార్మికులకు స్థలాలు కాంగ్రెస్ హయాంలోనే కేటాయించామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని సినీ పరిశ్రమను ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా ఎకో సిస్టమును సపోర్ట్ చేస్తామని తెలిపారు. తెలంగాణలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం అందులో ఏఐకి ప్రాధాన్యత ఇస్తాం.

రైజింగ్ తెలంగాణ నినాదంతో ముందుకు వెళ్తున్నాం, తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి చెందాలని అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన అందులో అందరూ భాగస్వాములు కావాలి. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చేసిన సూచనలకు సమావేశానికి హాజరైన సినీ ప్రముఖులంతా తమ సమ్మతిని తెలిపి.. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటామని స్పష్టం చేశారు.

# భయం బలం కాదు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వ బెదిరింపు యత్నాలను న్యాయ వ్యవస్థ తిప్పికొట్టింది
- బీఆర్ఎస్ నేత డా. శ్రవణ్ దాసోజు



హైదరాబాద్: రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వ అక్రమాలు, అణచివేత చర్యలను బీఆర్ఎస్ నేత డా. శ్రవణ్ దాసోజు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయ దళిత విద్యార్థి నాయకుడు, మరియు మాజీ ఎస్‌సి/ఎస్‌టి కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంతో ఈ ప్రభుత్వం చూపించిన దౌర్జన్యాలకు న్యాయస్థానం మరోసారి చరమగీతం పాడిందని పేర్కొన్నారు. "ఇది బలం కలిగిన ప్రభుత్వం కాదు, భయం, అవినీతి, డిక్టేటర్ భావజాలంతో నడిచే పాలనా యంత్రాంగం. సాధారణ ప్రజల నుంచి ప్రముఖుల వరకు ప్రతిఒక్కరినీ బెదిరించి, ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కే ప్రయత్నం చేస్తోంది. బంజారాహిల్స్ పోలీసుల వైఖరిని ఘాటుగా విమర్శిస్తూ.. ఒక ఎమ్మెల్యే ఫిర్యాదును స్వీకరించి తమ రాజ్యాంగ బాధ్యతను నెరవేర్చాల్సిన పోలీసు విభాగం, దానికి విరుద్ధంగా ఫిర్యాదు చేసేందుకు వచ్చినవారిపైనే అక్రమ కేసు నమోదు చేయడం అత్యంత దారుణం. పోలీసులు తమ విధిని విస్మరించి ప్రభుత్వం చేతిలో బొమ్మల్లా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుగా మారింది," అని దాసోజు పేర్కొన్నారు.

న్యాయస్థానాన్ని కృతజ్ఞతలతో ప్రశంసిస్తూ "ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేయడం ప్రభుత్వానికి నైతిక దెబ్బ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం తెలంగాణను "భయానక పోలీస్ రాజ్"గా మార్చిందని ఆరోపిస్తూ, "ప్రజల హక్కులు కాపాడాల్సిన ప్రభుత్వం వాటిని కాలరాస్తోంది. వాదోపవాదాలను వినడానికి బదులుగా ఆందోళనలు అణచివేయడం ధోరణిగా మారింది," అని తీవ్రంగా విమర్శించారు.

తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని మోసం చేసి, ప్రజాస్వామ్యాన్ని క్షీణింపజేసిన పాలనగా ఈ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రజల ఆత్మబలం, ప్రజాస్వామ్య విశ్వాసం ఎప్పటికీ తగ్గదు. ప్రజల న్యాయ హక్కులు పునరుద్ధరించేవరకు ఈ పోరాటం ఆగదు"ని పేర్కొన్నారు .



మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం హాజరయ్యారు. వధూవరులు శ్రీఆర్యాపాన్య, వెంకట శ్రీ నలిన్‌ను ఆశీర్వదించి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.



# ఇందిరమ్మ రాజ్యమా? పోలీస్ రాజ్యమా?

- మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్: అడిగితే అరెస్టులు.ప్రశ్నిస్తే కేసులు. నిలదీస్తే బెదిరింపులు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికం. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారు. సెలవు రోజుల్లో కావాలని మా నేతలను అరెస్ట్ చేస్తూ, సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారు. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు మేము కాదని గుర్తుంచుకోండి. తెలంగాణ సమాజమే మీకు తగిన బుద్ధి చెబుతుంది.

# అర్జున్ లెవల్.. లెవెన్!

- నీ వెనుక 11 అనే దరిద్రం ఉందంటూ వైసీపీతో బంధంపై పరోక్షంగా విసుర్లు
- సోషల్‌మీడియాలో పేలుతున్న సెటైర్లు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఒకప్పుడు తమ కోడి కూస్తే తప్ప తెల్లారదన్న గర్వంతో మీడియా మిడిసిపడేది. తమ ఆలోచన ప్రకారమే ప్రపంచం ఆలోచించాలనే అహంకారంతో విర్రవీగేది. తమ పత్రికలు/చానెల్‌లో వచ్చిందే జనం నమ్ముతారన్న భ్రమల్లో బతికేవి. మొత్తంగా.. రాజగురువులు గీరిన గీత లోపలే జనం ఆలోచన పరిమితమయ్యేది. ఆమేరకు చేసిన శ్రమదానంతో.. పాలకుల నుంచి పవర్‌ప్రాజెక్టులు, లైవ్ టెలికాస్టుల నజరానాలు అందుకునేవి. కానీ ఇప్పుడు రింగ్ రివర్సయింది.

మీడియాకు... అంటే ఎలక్ట్రానిక్ మీడియా.. ప్రింట్ మీడియాకు మొహమాటం ఉంటుందేమో కానీ, సోషల్‌మీడియాకు అస్సలు ఎవరితోనూ మొహమాటం ఉండదు. నిజం వెల్లడిస్తే తమకు పాలకులు యాడ్స్ ఇవ్వరన్న భయం ఉండదు. నిజాలు రాస్తే తమకు నాయకులు క్యాలెండర్, డైరీ యాడ్స్ ఇవ్వరేమోనన్న వెరపు ఉండదు. బుల్లెట్ దిగిందా? లేదా? అన్నదే ముఖ్యం.

ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియాకు యాడ్స్ పితలాటకం వల్ల నిజాలు దాచవచ్చు. వారితో ఉన్న అనేక బంధాల కారణంగా, నిజాలు చెప్పే ధైర్యం చేయకపోవచ్చు. అందులో కుల-మత మోహమాటాలూ, ఇంకా అనేక బాదరాయణ బంధాలూ ఉండవచ్చు. కానీ అలాంటి లంపటాలు సోషల్ మీడియాకు ఉండవు. అందుకే ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియా కంటే, సోషల్ మీడియా గాలికంటే వేగంగా జనంలోకి వెళుతుంది. ఫలితంగా పాలకులు తమ తప్పులు దిద్దుబాటు చేసుకుంటున్న పరిస్థితి. సూటిగా చెప్పాలంటే.. ఇప్పుడు మోతుబరి మీడియా అని చెప్పుకునే పెద్ద మీడియా సంస్థలకు సైతం.. సోషల్ మీడియా వార్తలే దిక్కు.

అంత పవర్‌ఫుల్ సోషల్‌మీడియాలో ఇప్పుడు పుష్ప అల్లు అర్జున్‌కు సంధించిన ఒక ఆసక్తికరమైన 'అంకెల అనుబంధం' తెగ చక్కర్లు కొడుతోంది. అర్జున్ లెవల్ ఇప్పుడు హిమాలయమంత ఎత్తులో ఉంది. అయితే ఆయన లెవల్ ఇప్పుడు 'లెవెన్' అంటూ.. ఆ లెవెన్‌తో.. అర్జున్‌కు ఉన్న అనుబంధాన్ని సవివరంగా, వ్యంగ్యంతో కూడిన వివరణతో



జనంలో నిలిచింది.

గత ఎన్నికల ప్రచారంలో జనసేనాధిపతి పవన్ కల్యాణ్.. టీడీపీ-బీజేపీతో కలసి కూటమిగా పోటీ చేశారు. అయితే ఆ సమయంలో పవన్ బంధువైన అల్లు అర్జున్.. నంద్యాలలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన మిత్రుడు శిల్పా గెలుపు కోసం ప్రచారం చేయడం వివాదంగా మారింది. సరే.. ఆ ఎన్నికల్లో అర్జున్ మిత్రుడు ఓడిపోయానుకోండి. అది వేరే విషయం.

సినిమా భాషలో సీన్ కట్ చేస్తే.. సంధ్య థియేటర్‌లో పుష్ప సినిమా చూసేందుకు అర్జున్ వచ్చిన సమయంలోనే, ఒక మహిళ తొక్కిసలాట జరిగి చనిపోయింది. ఆమె కుమారుడు ఇప్పుడు చావుబతుకులతో పోరాడుతున్నాడు. దానితో పోలీసులు అర్జున్‌పై కేసు పెట్టి, చంచల్‌గూడ జైలుకు పంపించిన విషయం తెలిసిందే.

అయితే దీనికి సంబంధించిన 11 అంకె.. ఇప్పుడు సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతోంది. " కర్మ సిద్ధాంతం ఇలాగే ఉంటుంది. సొంత పవర్‌ను వదిలి అద్దె లెవన్‌కు వెళ్లినప్పటి నుంచే ఈ దరిద్రాలు. అల్లు అర్జున్‌కు 2011లో పెళ్లయింది. ఆయన మే 11న నంద్యాల వెళ్లాడు. సంధ్య థియేటర్‌లో ఘటన 11న జరిగింది. ఆయనను ఏ-11గా కేసులో చేర్చారు. ఉదయం 11 గంటలకు పోలీసుస్టేషన్‌కు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. నీ వెనుక 11 అనే దరిద్రం ఉంది. అది పోతేగానీ నువ్వు గట్టెక్కవ్ పుష్ప" అంటూ పెట్టిన ఒక పోస్టు సోషల్‌మీడియాను షేక్ చేస్తోంది.

నీ వెనుక 11 అనే దరిద్రం ఉందన్న ఆ వ్యాఖ్య.. జగన్ నాయకత్వంలోని వైసీపీకి గత ఎన్నికల్లో వచ్చిన 11 సీట్లను గుర్తు చేస్తున్నట్లు అర్థమవుతూనే ఉంది. అంటే నంద్యాలలో వైసీపీ అభ్యర్థి ప్రచారానికి వెళ్లిన దగ్గర నుంచి, అర్జున్‌కు దరిద్రం పట్టిందన్నది సోషల్‌మీడియా సైనికుల కవి హృదయంగా కనిపిస్తోంది.



# ఎగతాళి చేసిన వారే ఈర్ష్యపడేలా అమరావతి ఎదగాలి!

"రిచ్ డాడ్ పూర్ డాడ్" అనే పుస్తకం ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన వ్యక్తిగత ఆర్థిక పుస్తకాలలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా 32 మిలియన్లకు పైగా కాపీలు అమ్ముడయ్యాయి. 51కి పైగా భాషల్లో అనువాదమై, 109




దేశాల్లో ప్రాచుర్యం పొందిన ఈ పుస్తకం, న్యూయార్క్ టైమ్స్ బెస్ట్ సెల్లర్స్ జాబితాలో ఆరు సంవత్సరాలకు పైగా నిలిచింది.

అందులో దాని రచయిత రాబర్ట్ కియోసాకి మంచి అప్పు' మరియు 'చెడు అప్పు' మధ్య తేడాను వివరించారు. ఆదాయం తెచ్చిపెట్టే ఆస్తులను సంపాదించడానికి వ్యూహాత్మకంగా ఉపయోగిస్తే, అప్పు సంపద సృష్టించడానికి శక్తివంతమైన సాధనమవుతుందని పేర్కొన్నాడు.

ప్రపంచంలో మొట్ట మొదటిసారిగా ఒక రాజధాని.. ప్రజల పన్నులతో కాకుండా అక్కడ అన్నదాతలు, ప్రభుత్వం ఆలోచనలతో నిర్మాణం మొదలెట్టింది. అప్పు ఎవ్వడూ ఊరకఇవ్వడు. ఎన్నోసార్లు వచ్చి పరిశీలించి, అభిప్రాయాలు తీసుకొని దీర్ఘకాలిక రుణం ఇస్తున్నాయి ప్రపంచ బ్యాంకు నుండి హడ్కో వరకు.

50% మౌలిక వసతులు, పచ్చదనం వుండేలా నిర్మిస్తున్న రాజధాని. ప్రభుత్వానికి, అన్నదాతలకు చెరో పాతిక శాతం మిగులుతుంది.

నిత్యం రోడ్లు త్రవ్వుతూ.. కరెంటు తీగలు పడుతూ.. దుమ్ము కొట్టుకొని పోతూ.. నీటి కోసం వాటర్ ట్యాంకుల మీద ఆధారపడుతూ.. చాలీ చాలని రోడ్లతో ట్రాఫిక్ జాములలో ఇరుక్కొంటూ.. చినుకు పడితే ముంపుకు గురయ్యే బడా రాజధానులలో కొన్ని ప్రాంతాలలో గజం మూడు లక్షలకు పైగా వుంది. నలభై వేల ఎకరాలలో చెరి పది వేల ఎకరాలకు గజం లక్ష వేసుకొన్నా.. చెరి 4,84,000 కోట్లు అంటే సుమారు పది లక్షల కోట్ల సంపద అవుతుంది. అందులో 50 వేల కోట్ల అప్పుచేసినా అదెంత దాని ముందు. ఇదీ సంపద సృష్టి అంటే. ఇదేదో అన్నదాతలు, ప్రభుత్వంకు మాత్రమే జరిగే యవ్వారం కాదు కదా.

ప్రభుత్వానికి వచ్చే సంపద ప్రజలది కాదా?

అటువంటి నిర్మాణంలో ఎంత ఉపాధి, ఎన్ని వ్యాపార అవకాశాలు, ఎన్ని ఉద్యోగాలు వస్తాయో ఆలోచించాలి




కదా?

ఎవడో పనికిమాలిన పొరుగు పురుగులు, రిటైర్ అయ్యి కొంపల్లో కూడా పట్టించుకోని వారు సచ్చే ముందు కూడా ఏడుస్తూ వ్రాసే వ్రాతలతో ఆంధ్రా తలరాత మారదు.

ఒక దార్శనికుడు చంద్రబాబు కట్టిన సైబరాబాద్ ఎకో సిస్టంతో తెలంగాణా బిందాస్‌గా బతికేస్తోంది. పల్లెల నుండి లక్షలా మంది వెళ్లి ఉపాధి, ఉద్యోగాలు పొందుతున్నారు. మహారాష్ట్ర నుండి దేశ వ్యాప్తంగా అమీర్పేట్ లో వచ్చి ఐటీ ట్రైనింగ్ సెంటర్లలో చదువుకొంటున్నారు.

ఎవడమ్మ మొగుడి సొమ్ములూ తెచ్చి పెట్టడం లేదు రాజధాని అమరావతికి. దాని ప్రస్తుత ప్రణాళిక మరియు రైతులు ఇచ్చిన భూమి తోనే అది రాజధానిగా మారుతుంది. ఆ సంపద మాత్రం ప్రజలందరికీ చెందుతుంది. ఇలా చెప్పి ఉండాల్సింది చెప్పుతో కొట్టినట్లు. మంత్రి నారాయణ ఉన్నత చదువులు చదువుకొన్న వారు కాబట్టి చాలా సౌమ్యంగా.. అర్థం అయ్యేట్లు చెప్పారు. పనిలేని గాడిదలకు అర్థం అయినా అవి ఓండ్ర పెడతాయి. పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

ఎందుకంటే ఎన్నికలు మూడు ముక్కలు, అమరావతే ఏకైక రాజధాని అని జరిగింది కాబట్టి, జనం ఆకాంక్షల మేరకు 10 లక్షల కోట్ల సంపద సృష్టితో పాటు, అంతర్జాతీయ స్థాయి నగరంగా గర్వంగా తలెత్తుకొనేలా నిర్మించాలి. రాజధాని లేని రాష్ట్రం అని ఎగతాళి చేసిన వారు ఈర్ష్యపడేలా మరికొన్ని శతాబ్దాలకు సరిపడేలా దాని నిర్మాణం మొదలవ్వాలి.

- చాకిరేవు

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 27, డిసెంబర్ 2024

## నా వల్ల తప్పు జరిగితే హెూంగార్డుకైనా సారీ చెబుతా

- **పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**



హైదరాబాద్: నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల జాతీయ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. సంధ్య థియేటర్ ఘటనకు నేషనల్ మీడియా సంస్థలు మద్దతిస్తున్నట్టుగా ఉందని ఆయన అసహనం వెలిబుచ్చారు. అయితే తన వ్యాఖ్యల పట్ల సర్వత్రా విమర్శలు రావడంతో ఆయన క్షమాపణ చెప్పారు. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ... చేసిన తప్పును అంగీకరించడం గొప్ప విషయమని, అదే మిమ్మల్ని ప్రత్యేకమైన వ్యక్తిగా నిలబెట్టిందంటూ సీవీ ఆనంద్ ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. నరేశ్ అనే వ్యక్తి చేసిన ఆ ట్వీట్ ను సీవీ ఆనంద్ రీట్వీట్ చేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"ఎప్పుడైనా నేను తప్పు చేశానని భావిస్తే నా హెూంగార్డుకైనా సరే క్షమాపణ చెప్పేందుకు వెనుకాడను. ఈ గుణం నాలో చిన్నప్పటి నుంచి ఉంది. బహుశా క్రికెట్ ఆడడం వల్ల వచ్చి ఉంటుంది. క్రికెట్ ఆడడం అనేది నన్ను మెరుగైన వ్యక్తిగా మలిచింది. నా అహాన్ని వదిలేయడం ద్వారా నేను అందరిలో ఒకడిగా ఉండాలనుకుంటాను. ఓ వ్యక్తిని పరిపూర్ణ మానవుడిగా మలిచేందుకు జట్టుగా ఆడే క్రీడలు చాలా ముఖ్యమని భావిస్తాను. కానీ కార్పొరేట్ తరహా విద్యా వ్యవస్థలో ఇటువంటి అవకాశం లేకుండా పోవడం దురదృష్టకరం" అని సీవీ ఆనంద్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## సిరి కోల్పోయిన శ్రీలక్ష్మి!

- **వెంటాడిన పాపం**
- **వైఎస్ ఎఫెక్ట్**



ఐఏఎస్ అధికారి.. శ్రీలక్ష్మి గురించి రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశ వ్యాప్తంగా తెలుసు. దీనికి కారణం .. దేశంలోనే తొలిసారి ఒక మహిళా ఐఏఎస్ అధికారి సుదీర్ఘకాలం జైల్లో ఉండడం! కారణాలు ఏవైనా కూడా.. అవినీతి చుట్టూ అలుముకున్న పంజరంలో చిక్కిన శ్రీలక్ష్మి.. అక్రమాలకు ఒత్తాసు పలికారని.. అప్పట్లోనే సీబీఐ తేల్చింది. తర్వాత.. కేసులో అరెస్టు కావడం.. సుదీర్ఘ కాలం జైల్లోనే ఉండడం అప్పట్లో సంచలనాలు. అయితే.. ఇప్పుడు అవే శాపాలుగా మారాయి.

వైఎస్ రాజశేఖరరెడ్డి జమానాలో గనుల శాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీలక్ష్మి చేసిన సంతకాలు.. తర్వాత కాలంలో ఆమెకు చిక్కులు తెచ్చిపెట్టారు. ఏ కారణంతో కళ్లు మూసుకుని సంత కాలు పెట్టారో.. అని సీబీఐ తన చార్జిషీట్‌లో స్పష్టం చేసింది. అలా.. ఆమె చాలా రోజుల పాటు జైలు జీవితాన్ని గడపాల్సి వచ్చింది. ఆ తర్వాత.. బయటకు వచ్చినా.. ఆమెకు తగ్గ పోస్టు అయితే దక్కలేదు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత.. తొలి ఐదేళ్లపాటు అంటే 2019 వరకు తెలంగాణలోనే ఉన్నారు.

ఆతర్వాత.. ఏపీలో మళ్లీ వైఎస్ జగన్ పాలన ప్రారంభమైన తర్వాత.. అఘమేఘాలపై ఆమెను ఏపీకి తీసు కువచ్చారు. కీలక పదవిని కట్టబెట్టారు. మళ్లీ అక్రమాల ఆరోపణలే వినిపించాయి. ఇక, కూటమి సర్కారు వచ్చిన తర్వాత.. శ్రీలక్ష్మి.. మళ్లీ పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. ఆమెకు ఇప్పటి వరకు కూటమి సర్కారు పోస్టింగు ఇవ్వలేదు. అయితే.. ఇప్పుడు అసలు కథ తెరమీదికి వచ్చింది. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నీరభ్ కుమార్ ప్రసాద్.. మరో వారంలో పదవీ విరమణ చేయ నున్నారు. మరి ఈయన తర్వాత.. అత్యంత కీలకమైన.. అధికార వర్గాన్ని, పాలనను కూడా ముందుకుతీసుకువెళ్లే.. స్థాయిలో ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టును ఎవరికి ఇవ్వాలి? అనే ప్రశ్న వస్తే.. నీరభ్ కుమార్ తర్వాత.. స్థాయి, స్థానంలో శ్రీలక్ష్మే ఉన్నారు. ఇప్పుడున్న ఐఏఎస్ అధికారుల్లో ఆమే అత్యంత సీనియర్ అధికారి. దీంతో ఆమే తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావాల్సి ఉంటుంది.

కానీ, ఆమె చేసుకున్న పాపం.. కేసుల్లో చిక్కుకున్న తీరు కారణంగా.. ఆమె పేరు పరిశీలనలోనే లేకుండా పోయింది. కనీసం.. ఆమె ఈ జాబితాలో ఎక్కడా లేకపోవడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. వైఎస్ ఎఫెక్ట్.. వెంటాడిన పాపం.. శ్రీలక్ష్మికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టు లేకుండా చేసేసింది. జీవితంలో ఐఏఎస్‌లు.. ఈ పోస్టు కోసం ఎంతో శ్రమిస్తారన్న విషయం.. కలలు కంటారన్న విషయం తెలిసిందే.

- యోగ

## రేవంత్ సోదరులను కనీసం పోలీస్ స్టేషన్‌కు కూడా పిలవరా?

- **సాయి రెడ్డి రాసిన ఆత్మహత్య లేఖలో ఉన్న తన సోదరులపై రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోరు ?**
- **సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి టి.హరీష్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం**



హైదరాబాద్: దురదృష్టకరమైన ఘటనలో గాయపడిన శ్రీతేజ్‌ను కేసీఆర్ గారి సూచనతో బీ ఆర్ ఎస్ నేతలం పరామర్శించాం. శ్రీతేజ్ కోలుకుంటున్నారు ,వైద్యానికి శ్రీతేజ్ స్పందిస్తున్నారు. శ్రీతేజ్‌కు స్పర్శ కూడా మెరుగైందని డాక్టర్లు చెబుతున్నారు. భగవంతుడి దీవెనలతో శ్రీ తేజ్ కోలుకుని మళ్ళీ మామూలు మనిషిలా బయటకు రావాలని కోరుకుంటున్నాం.

ఆస్పత్రి యాజమాన్యం భాస్క ర్ రావు నేతృత్వం లో శ్రీతేజ్ కు మంచి వైద్యాన్ని అందిస్తోంది. తొక్కిసలాట లో మరణించిన రేవతి కి మా ప్రగాఢ సానుభూతి. తాను మరణిస్తున్నా కొడుకు శ్రీ తేజ్ ను రక్షించుకోవడానికి రేవతి పడ్డ తపన మనం చూశా.

రేవతి అందరి మనసును కరిగేలా చేసింది.

ఇక్కడ రాజకీయాలు మాట్లాడే సందర్భం కాదు. ప్రతిపక్షాల పై సీఎం రేవంత్ నెపాన్ని నెడుతున్నపుడు రాజకీయాలు మాట్లాడలేక ఉండని పరిస్థితి. సంధ్య థియేటర్ ఘటన జరిగిన పది రోజులకు సీఎం ,మంత్రులు స్పందించారు. గురుకులాల్లో చనిపోతున్న పిల్లల కుటుంబాలను రేవంత్ రెడ్డి ,ఆయన మంత్రివర్గం ఎందుకు పరామర్శించలేదు? గురుకులాల పిల్లల మాతృ మూర్తుల శోకాన్ని సీఎం ఎందుకు గుర్తించడం లేదు? చట్టం అందరికీ సమానమే అంటున్న సీఎం రేవంత్ కొండారెడ్డి పల్లి లో మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిని ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? సాయిరెడ్డి రాసిన ఆత్మహత్య లేఖలో ఉన్న తన సోదరులపై రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోరు ?

రేవంత్ రెడ్డి సోదరులను కనీసం పోలీస్ స్టేషన్ కు కూడా పిలవరా ? సినీ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రభుత్వం చర్చల గురించి రాష్ట్ర ప్రజలు ఏమనుకుంటున్నారో అందరికీ తెలుసు. ప్రేమానురాగాలతో మనసులు గెలవాలి కానీ భయాందోళనలు సృష్టించి కాదు. రాష్ట్రానికి మంచి జరిగితే అందరం హర్షించాలి.

## తెనుగు లెంక సీతా రామ మూర్తి చౌదరి

పాటలీ పుత్రమ్ము కోట కొమ్మల మీద
తెలుగు జండాలు నర్తించు నాడు
ఢి ల్లీసు నెదిరి జెండిన తెలుగు విలుకాండ్రు
నవలక్ష లోరుగల్ గలియు నాడు
రాచూరు కదన మందేచి తళ్ తళ్ మంచు
తెలుగు జోదుల కత్తి తిరుగునాడు
అల చో ళ పాండ్య భూముల తెల్గుసర్కార్ల
పసు పు సూయాణమై ప్రాకు నాడు
చూచి సంతోష భారంబు మోచి శిరము
నూచు భాగ్యంబు నకు నింత నోచ లేక
ఏల పుట్టితిని పుడి సీ! ఏటి బ్రతుకు ?
కటకటా దాటి పోయె బంగారు యుగము. ..
– తుమ్మల సీతారామమూర్తి చౌదరి .



- జి వి రామ్ ప్రసాద్ ,విజయవాడ

## ఎవడ్రా హీరో?



జన్మనిచ్చిన మా అమ్మ హీరో
జీవితాన్నిచ్చిన మా నాన్న హీరో
కడుపు నింపే రైతన్న హీరో
రక్షణనిచ్చే జవాన్ హీరో
పాఠాలు చెప్పే గురువు హీరో
బాధ్యతలు మోసే కుటుంబపెద్ద హీరో
ధర్మం కోసం పోరాడే వారు హీరోస్
వీళ్ళు నిజమైన హీరోస్
ఎటువంటి ప్రతిఫలం ఆలోచించకుండా
ప్రాణాలను తెగించి పోరాడే
నిస్వార్థ సేవకులు హీరోస్

మేకప్ వేసుకొని
డమ్మీ గన్నులు పట్టుకొని
థర్మకోల్ బొమ్మలు ఎత్తుకొని
బిల్డప్లు ఇచ్చే సినిమా హీరోలు హీరోలు కాదు.
జస్ట్ యాక్టర్స్(నటులు) అంతే!!
మాట వాళ్ళది కాదు,
ఫైట్ వాళ్ళది కాదు,
జుట్టు వారిది కాదు.
పాట వాళ్ళది కాదు.
జస్ట్ మూడు గంటలు తెర మీద కనిపించి
డబ్బులు సంపాదించుకొనే సాధారణ వ్యక్తులు.
పదవులు,డబ్బు కోసం కులమతాలను అడ్డుపెట్టుకొని
రాజకీయ వ్యభిచారం చేసేవాళ్ళు కూడా హీరోస్ కాదు!!

వీళ్ళకోసమా మీరు గుడ్డలు చింపుకొనేది!?
వీళ్ళకోసమా డబ్బులు ఖర్చుచేసేది!?
వీళ్ళకోసమా కొట్టుకు చచ్చేది!?
వీళ్ళకోసమా ప్రాణాలు తీసుకొనేది!?

దేశం కోసం, ధర్మం కోసం ఛ స్తే
హీరోస్ అంటారు!
హీరోలు,రాజకీయ నాయకుల కోసం ఛస్తే
జీరోస్ అంటారు!!

ఇకనైనా మారండి..
సినిమాని సినిమాలాగా చూడండి.

- సేకరణ

## బీసీ కులగణనపై బీజేపీ వైఖరి చెప్పాలి

- **బీసీల హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదు?**
- **బీసీలంటే బీజేపీకి లెక్క లేదా ?**
- **బీసీల సంక్షేమాన్ని గాలికొదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన శాలివాహన మరియు అరెకటిక సంఘం నేతలు**

హైదరాబాద్: బీసీ కులగణనపై తమ వైఖరి ఏంటో బీజేపీ పార్టీ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ పార్టీ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. బీసీలంటే బీజేపీ పార్టీకి లెక్కలేదా అని అడిగారు.

గురువారం నాడు కుమ్మరి సంఘం నేతలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తన నివాసంలో కలిశారు. బీసీలు, ముఖ్యంగా కులవృత్తుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేశారు. కేసీఆర్ కులవృత్తులకు అన్ని విధాలా మద్ధతిచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను కుదేలు చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నా... బీజేపీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. బీసీలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు అవ్వడం బీజేపీ పార్టీకి ఇష్టం లేదా అని ప్రశ్నించారు.

బీసీ కులగణన విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని సూచించారు. దేశవ్యాప్తంగా కుల



గణనకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టం తీసుకొస్తే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరుగుతుందని, కానీ కేంద్రం ఆ దిశగా అడుగులు వేయకపోవడం అంటే బీసీలపై ప్రేమ లేనట్లే మనం అర్థం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్ల శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర శాలివాన సంఘ నాయకులు దుగుంట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్ , రేపాక రాంబాబు, రావులకోల్ ఎన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం నాయకులు హకీంకారి సురేందర్, జి. కె జహంగీర్, జీ. కే పరమేశ్వర్, ఏ వెంకటేశ్వర్, జి.కే అఖిల బాయి పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నుంచి గోల్డెన్ టెంపుల్ వరకు ప్రత్యేక రైలు

- **వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



హైదరాబాద్: ప్రధాని ఆదేశాల మేరకు భారత ప్రభుత్వం మూడోసారి వీర్ బాల్ దివస్ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. 2022లో తాను సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మోదీ ఆదేశాల మేరకు తొలిసారిగా తాను వీర్ బాల్ దివస్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించానన్నారు. మూడో సారి ప్రతీ జిల్లాలు,పాఠశాలల్లో ఈ వీర్ బాల్ దివస్ ను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలందాయన్నారు.

ఈ దివస్‌ను పాఠ్య పుస్తకాల్లో సిలబస్ లాగా పెట్టాలని డిమాండ్లు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని తాము పరిగణనలోకి తీసుకున్నామన్నారు. తప్పకుండా సిలబస్ లో వీర్ బాల్ దివస్ ను పాఠ్యాంశాల్లో పెట్టడంపై స్వయంగా ప్రధాని మోదీతో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

350 యేళ్ల క్రితం వీర్ సాహెబ్ బలిదానం డిసెంబర్ 26 రోజే జరిగిందన్నారు. భారత్ ధర్మాన్ని, ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు గురు గోవింద్ సింగ్ ఆదేశానుసారం బలిదానం చేశారన్నారు. బలిదానం చేసిన వారు కేవలం భారత బిడ్డలున్నారు. వీరి బలిదానాలను బీజేపీ నమస్సులు చేస్తుందన్నారు. ఇలాంటి వీర పుత్రులను జన్మనిచ్చిన ఆ తల్లిదండ్రులకు కూడా శిరస్సువంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. దేశం కోసం బలిదానాలు చేసిన ప్రతీ ఒక్కరికి నమస్కరిస్తున్నా నన్నారు. ప్రస్తుతం ప్రతీ ఒక్కరూ వీరి బలిదానాల చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. బలిదానాల దినోత్సవాన్ని కూడా పేరు మార్చాలనే డిమాండ్ ఉందన్నారు. దీనిపై కూడా చర్యలు చేపడతామన్నారు. వీర్ బాల్ దివస్ పేరు మార్పుపై కూడా ప్రధానమంత్రి మోదీకి వివరిస్తాన న్నారు. పాఠ్యాంశాల్లో ఈ అంశం ఉండటం అత్యంత ఆవశ్యకమన్నారు. చరిత్రను బోధించాల్సిన అవసరం ఉందన్నారు. వీర్ బాల్ దివస్‌లో బలిదానాలను యువతకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. 28న రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వస్తున్నారని తెలిపారు. సిక్కు సోదరుల డిమాండ్ మేరకు సికింద్రాబాద్ నుంచి గోల్డెన్ టెంపుల్ వరకు ప్రత్యేక రైలును ఏర్పాటు చేయాలనే డిమాండ్ పై అందరం కలిసి మంత్రితో చర్చిద్దామన్నారు. ఈ విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బల్ దేవ్ సింగ్, బగ్గా సింగ్, గురుదేవ్ సింగ్, బగేందర్ సింగ్, హరిసింగ్, చంద్రశేఖర్, రాంచందర్, గౌతమ్ రావు, ప్రేమేందర్, డా. శిల్పారెడ్డి, జయశ్రీ, హర్విందర్, మధుసూదన్, కొండేటి లాంటి వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.





హైదరాబాద్ జీఎంఆర్ ఎయిర్పోర్ట్ ప్రాంగణంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, మాజీ మంత్రి, పార్లమెంట్ సభ్యులు మనవరాలు (టీజీ భరత్ కుమార్తె) వివాహం జరిగింది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, చిరంజీవి , పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు , పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

6

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 27, డిసెంబర్ 2024

# విద్యుత్ భారాల పాపం జగన్ రెడ్డిదే!

- పాపాల నుంచి తప్పించుకునేందుకు ధర్నాలు
- విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతితో ప్రజలపై భారం
- దమ్ముంటే చర్చకు రావాలి
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య



మంగళగిరి, మహానాడు: విద్యుత్ భారాలపై వైసీపీ నేతలకు దమ్ముంటే చర్చకు రావాలని.. జగన్ రెడ్డి అవినీతి, చేతగాని పాలన ఫలితమే నేడు ప్రజలపై విద్యుత్ భారం పడిందని.. ఆయన చేసిన పాపం మీదే ఆయన ధర్నాకు దిగుతున్నాడని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య విమర్శించారు. నేడు ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన అంతా అవినీతి మయం, ఆయన మాట్లాడే ప్రతి మాట అబద్దాల మూట. జగన్ అవినీతి వలన ప్రజలపై పడిన విద్యుత్ భారం లక్షా 29 వేల కోట్లు. విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్ రెడ్డిదే.. దీనిపై చర్చకు వచ్చే ధైర్యం జగన్ రెడ్డికి ఉందా?ఎవరు మీద ధర్నా చేస్తారు జగన్ రెడ్డి. నాడు తాను చేసిన అవినీ పరిపాలన మీద ధర్నా చేస్తారా? అని నిలదీశారు. ఇంకా, రామయ్య ఏమన్నారంటే... తన చేతగాని పాలన వలన వినియోగదారులపై పడిన విద్యుత్ ఛార్జీల భారం రూ. 32,166 కోట్లు, విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు రూ. 49,596 కోట్లు, వీటీపీఎస్, కృష్ణపట్నం థర్మత్ ప్లాంట్ల ఏర్పాటులో జాప్యంతో ప్రజలపై పడి భారం రూ. 12,818 కోట్లు, పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణం జాప్యంతో ప్రజలపై పడిన భారం రూ. 4,737 కోట్లు, స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లతో కలిగిన నష్టం రూ. 2,691 కోట్లు.

ఏడాదికి 7000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోళ్లతో(సెకి) వచ్చే నష్టం రూ. 3,850 కోట్లు, దీనిలో రూ. 1700 కోట్లు జగన్ రెడ్డి కొట్టేశారని అమెరికా కోర్టులో కేసు ఉంది. విద్యుత్ రంగంలో చేసిన అప్పులపై పడిన వడ్డీ భారం రూ. 10,892 కోట్లు. ఈ భారాలన్నీ మీ నిర్వాకం వల్ల కాదా జగన్ రెడ్డి? మీ అసమర్థ పాలనలో ఏపీ డిస్కంలు, ఏపీపీడీసీఎల్ నిర్వహణ వైఫల్యాలతో వచ్చిన నష్టం రూ. 9,618 కోట్లు. మీ అవినీతికోసం ఇక్కడ జెన్ కో ప్లాంట్లలలో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వాస్తవం కాదా? దాని వల్ల కలిగిన నష్టం రూ. 3,135 కోట్లు. విజయసారెడ్డికి చెందిన నాసిరకం బొగ్గు కొనుగోళ్లవలనే జన్ కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందనేది నిజం కాదా? మొత్తంగా మీ అవినీతి నిర్వాకంతో కలిగిన రూ. 1,29,503 కోట్ల నష్టంతోనే నేడు ప్రజలపై ఈ విద్యుత్ భారాలు పడ్డాయి. చెయ్యాల్సింది అంతా చేసి నేడు అమాయకపు సుద్దపూసవలే ధర్నా అంటే జనాలు ఛీ కొట్టక ఊరుకోరు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై ఎంక్వైరీ జరుగుతోంది. మీ బండారం త్వరలోనే బయట పడుతుంది.

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఏదైనా ఒక్క కొత్త విద్యుత్ ప్లాంట్ అయినా ప్రారంభించారా? విద్యుత్ వెలుగులకు ఆద్యుడు చంద్రబాబు. 1995 - 2024 చంద్రబాబు పాలనలో 5 మెగా వాట్ల విద్యుత్ ఉత్తత్పిని చంద్రబాబు పెంచారు. 2014 -2019 రాష్ట్ర విభన తరువాత పెంచిన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9,463 మెగావాట్లు. రాష్ట్రంలో మొత్తం 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిలో చంద్రబాబు తెచ్చిన విద్యుత్ ఉత్పత్తే 15 వేల మెగావాట్లు. రాష్ట వ్యాప్తంగా21 లక్షల వీధి దీపాలను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుది. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క వీధి దీపమైన పెట్టారా? జగన్ రెడ్డి దీనిపై ఓపెన్ డిబెట్ కు వస్తారా ? 1998 లో ఏపీలో విద్యుత్ సంస్కరణల చట్టం తీసుకు వచ్చిందే చంద్రబాబు. 2019 లో కూడా మేము అధికారంలో ఉండి ఉంటే నేడు ఈ విద్యుత్ ఛార్జీల బాధుడు ఉండేది కాదు.

మీ పాపాన్ని నాడు ఆ ఏసు ప్రభువు శిలువ మోసినట్లు నేడు చంద్రబాబు మోస్తున్నాడు. ఐదేళ్లలో మీరు తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను దోచుకున్నారు. నాడు మీరు మార్కెట్ లో విచ్చలవిడిగా విద్యుత్ కొనుగోళ్లు చేయండంతో 2022-23లో రూ. 6,072 కోట్లు, 2023-24 లో రూ. 9,412 కోట్లు ప్రజలపై భారం మోపారు. ఇప్పుడు ఈ భారం మీ పాపం కాదని చెప్పే ధైర్యం మీకు ఉందా ? మాజీ మంత్రి రోజా జగన్ రెడ్డిని బిజినెస్ మ్యాన్, ఫ్యామిలీ మ్యాన్ గా సక్సెస్ అయ్యారు అంటున్నారు. అవును మంచి బిజినెస్ చేసి రూ. 43 వేల కోట్ల ప్రజాధనం కొట్టేశారని సీబీఐ కూడా చెప్పింది.

తల్లిని, చెల్లిని, బాబాయి కూతుర్ని, బాబాయిని, బామ్మర్థులను కాదన్న ఈయన ఏ విధంగా ఫ్యామిలీ మెన్? ఫ్యామిలీ అంటే జగన్ రెడ్డి, ఆయన భార్య భారతీ రెడ్డిగారేనా? ఫ్యామిలీ అంటే చంద్రబాబు ఫ్యామిలా ఉండాలి. వైసీపీ నేతలు అబద్ధాలతో ప్రజలను ఏమార్చలనుకుంటే.. చివరకు గెలిచేది నిజమే అని తెలుసుకోవాలి.

# జగన్ పాలనలో సొమ్ములు వైసీపీకి.. కష్టాలు ప్రజలకు!

- గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి ఆరోపణ

మంగళగిరి, మహానాడు: పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు విడుదల చేసిన విజన్-2047 డాక్యుమెంట్ లో బీసీల సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు పేర్కొన్నారని, బీసీలు అభివృద్ధి దిశగా బాటలు వేసేందుకు ఒక వినూత్న రీతిలో డాక్యుమెంట్ ను తయారు చేసినట్టు తెలిపారు. జగన్ దీన్ని స్వాగతించకపోగా అవమానకరంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే...

విజన్-2047 డాక్యుమెంట్లో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, సామాజికపరంగా అన్ని రంగాల్లో ముందుండే విధంగా ఈ డాక్యుమెంట్ ను రూపొందించారు. బీసీల జీవితాలు మెరుగుపడతాయి. ఇది జగన్ కు ఇష్టంలేదు. జగన్‌లో పెత్తందారీ పోకడలు ఇంకా పోలేదు. చంద్రబాబు ప్రవేశపెట్టే పూర్ టు రిచ్ విధానానికి జగన్ అనుకూలురో, వ్యతిరేకులో సమాధానం చెప్పాలి. బీసీల రక్షణ చట్టం గురించి కూడా విజన్ - 2047 డాక్యుమెంట్ లో పొందుపరిచారు. భవిష్యత్తులో బీసీలకు ఇదొక వజ్రాయుధంగా ఉపయోగపడుతుంది. న్యాయ పరంగా, సాంకేతికపరంగా అన్ని అంశాలను కూలంకుశంగా చర్చించి ఈ రక్షణా చట్టాన్ని తయారు చేస్తున్నారు. దీన్ని ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు పరితపిస్తున్నారు.

బీసీ ఫెడరేషన్, బీసీ సమాజం, సంఘాల బలోపేతం కోసం రోడ్ మ్యాప్ కూడా తయారు చేశారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఇంటి ఎదురుగా ఉన్న బీసీల గృహాలను కూలదోయించి రోడ్డు వేసుకున్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల నాయకత్వంలో రూ.4,500 కోట్లు ఖర్చు చేసి 3,000 కిలోమీటర్లు సిమెంటు రోడ్లు నిర్మించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎంతో మేలు కల్పించారు. 2047 డాక్యుమెంట్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ఆహార, ఆరోగ్య భద్రత , ఉపాధి, విద్యా భద్రత కల్పించనున్నారు. ఈ విధానంపై జగన్ అభిప్రాయం తెలపాలి. జగన్ కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు. ప్రతి ఒక ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయదలిచాం.

సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, శరత్ చంద్రారెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి కుటుంబాలలో మాత్రమే జగన్ పారిశ్రామికవేత్తలుగా తయారు చేశారు. వీరు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు. మద్యాన్ని వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలకు అప్పగించారు. సొమ్ము మీకు, కష్టాలు పేద ప్రజలకు దక్కాయి. జగన్ హయాంలో కల్తీ మద్యం తాగి అనేక మంది చనిపోయారు. 25 లక్షల మంది కిడ్నీ, లివర్ వ్యాధితోను,



పక్షవాతం వచ్చి ఇబ్బంది పడ్డారు. జగన్ వైసీపీ నాయకుల కుటుంబాలలోని వ్యక్తులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తే చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలలోని ప్రజలను గుర్తించి 2047 విజన్ ద్వారా ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త ను తయారు చేయాలనుకుంటున్నారు.

చంద్రబాబు మద్యం పాలసీ నచ్చి అనేకమంది స్వచ్ఛందంగా వచ్చి మద్యం షాపులు పాడుకున్నారు. రాష్ట్రంలో గౌడ కులస్థులకు మద్యం షాపుల్లో భాగస్వామ్యం కల్పించారు. వారికి కూడా కోటా కేటాయించి వారిని కూడా ముందుకు తీసుకెళుతున్నారు. జగన్ పాలనలో విదేశీ విద్య లేదు, ఉన్నత విద్యా శిక్షణ లేదు. బీసీ భవనాలు లేవు. మొత్తం రద్దు చేసేశారు. చంద్రబాబు వచ్చి ఈ 6 నెలల్లోనే బీసీలకు 39,700 కోట్లు బడ్జెట్ నిధులు మంజూరు చేశారు. 1973 కోట్లు రుణాలకు కేటాయించి అందులో 1850 కోట్లు సబ్సిడీ కూడా ఇవ్వడం జరిగింది. బీసీ స్టడీ సర్కిళ్లు పునరుద్ధరిస్తున్నాం.

మెగా డిఎస్సీకి తొలి సంతకం చేశారు. ఆరు వేల మంది పిల్లలకు కోచింగ్ ఇస్తున్నాం. వందమంది ఐఏఎస్ పిల్లలను సెలెక్ట్ చేసి కోచింగ్ సెంటర్లు పెట్టి నేడు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి జిల్లాకొక బీసీ భవన్ పెడితే వాటిని జగన్ వచ్చి ఆపేశారు. వాటిని నేడు పునరుద్ధరిస్తున్నాం. ఉపాధి హామీ చట్టానికి బీసీ నిధులు అనుసంధానం చేసి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేయనున్నట్టు నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారు. బీసీలకు కూటమి పాలన స్వర్ణ యుగం కాబోతోంది.

ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు.

# హరగోపాల్ గారూ.. మీకిక్కడ ఏం పని?

- మీరేమైనా మమ్మల్ని ఆర్చేవారా ? తీర్చేవారా ?
- మీరు మమ్మల్ని తరిమేసిన వారు
- ఎలా విడదీద్దామా అనే పరమ నీచపు బుద్దేమిటి మీకు ?
- మీ బొంద.. మీ నీటిపారుదల విషయాలకు కాలం చెల్లింది





అమరావతి, మహానాడు: హరగోపాల్ గారూ.. మీకిక్కడ ఏం పని సర్ ? ఏదో సదస్సు కోసం వచ్చారట. చూసుకొని వెళ్ళాలి. మా రాష్ట్రం గురించి మీకెందుకు సర్? మీరేమైనా మమ్మల్ని ఆర్చేవారా ? తీర్చేవారా? మీరు మమ్మల్ని తరిమేసిన వారు. మా బ్రతుకు మేము బ్రతుకుతున్నాము . మళ్ళీ ఇపుడొచ్చి పుల్లలు పెట్టడం తప్ప ఏమైనా ప్రయోజనం ఉందా మీ మాటల వలన ?

నేనొక ప్రొఫెసర్‌ని అంటూ మొదలుపెట్టకండి. హ్యాపీగా 60 ఏళ్ళపాటు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, మళ్ళీ అదే ప్రభుత్వాన్ని తిడుతూ మీరు సమాజ ప్రతినిధిగా వాళ్ళ వాణి వినిపిస్తూ వచ్చిన నక్సలిజమే వెనక్కి వెళ్ళిపోయి చాలా సంవత్సరాలు అయిపోయింది. మాకెందుకు సర్ మీ బోధనలు? మమ్మల్ని ఇలా బ్రతకనీయండి చాలు!

2016-17 నుంచి 2019 దాకా మీలాంటి మేధావులు తెలంగాణలో ఉంటూ అమరావతి మీద కక్కిన విషం చాలు. చివరికి వరల్డ్ బాంక్ లోన్ కు కూడా వ్యతిరేకంగా గుజరాత్ నుంచి మేధా పాట్కర్, రిటైర్ అయిపోయిన దేవసహాయం మెదలుకొని మీదాకా అమరావతిని తెగ ఆడిపోసుకొన్నారు.

2019 జూన్ నుంచి మా రాష్ట్రంలో మీలో ఒక్కరు కనిపిస్తే ఒట్టు! అందరూ మాయం. వున్న రాజధాన్ని ఆపేసి మూడు రాజధానులు అంటూ సర్కస్ చేస్తుంటే మీరెక్కడ దాక్కున్నారు ? ఆ రోజు వచ్చి అది తప్పు అని చెప్పలేక పోయారే? మీ మేధా పాట్కర్‌కు, దేవ సహాయాలు మూగబోయారా? భయపడ్డారా ? లేకపోతే మనోడు కదా రాజ్యం చేసేది అనేసి, ఆంధ్రాకు రాకుండా హైదరాబాదులోనే దాక్కున్నారా ?

అప్పట్లో ప్రభుత్వం తెగ అప్పులు చేస్తుంటే ఇది తప్పు అని హరగోపాల్‌లోని ప్రొఫెసర్ ఎందుకు చెప్పలేదు ? నిద్రబోయాడా? లేక మీరు కేవలం చంద్రబాబును మాత్రమే తిట్టాలి అనే వ్రతానికి భంగం అవుతుందనా?

2004లో చంద్రబాబు మళ్ళీ అధికారానికి వచ్చి ఉంటే ఉస్మానియాయునివర్సిటీని ఒక హొటల్ కింద మార్చేసే వాడు అన్న మీ ఆంధ్రజ్యోతి వ్యాసంలోని మాటలు మేము మరచి పోలేదు. చంద్రబాబు మీద మీరు కక్కిన విషం అది. రిటైర్ అయిపోయినా... ఆంధ్రా ప్రజలు 164 సీట్లతో గెలిపించుకొన్న ప్రభుత్వాన్ని, చంద్రబాబుని తప్పుబట్టే బుద్ధి మీకు పోలేదే ? తెలంగాణ నుంచి మమ్మల్ని తరిమేసేదాకా నిద్ర పోలేదు. అది చాల్లేదా మీ కడుపు మంటకి ! ఇప్పుడు మళ్ళీ రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అంటూ విభజన వాదాన్ని మళ్ళీ తెస్తున్నారు ? మీకింక వేరే పనేమీ ఉండదా ? మేము ఇలా కూడా బ్రతకడం చూల్లేకున్నారా ? ఎవరు చెప్పారయ్యా నీకు విడిపోతామని?

మీలోని ప్రొఫెసర్ బాగా తుప్పు పెట్టి పోయాడు. ఎందుకంటే మీరు అసలు సబ్జెక్ ఫాలో కావడం మానేసి చాలా రోజులు అయినట్టుంది. ఎందుకంటే మీరు చెప్పే పాచిపోయిన రాగం రాయలసీమ వెనుకబడుంది అనేది మారిపోతోంది. కొన్ని కోస్తా జిల్లాల కంటే కొన్ని రాయలసీమ జిల్లాలు GSDPలో ముందున్నాయి. సర్వీస్ సెక్టార్ మొదలుకొని, కియా నుంచి పట్టిసీమ దాకా చాలా మార్పులు తెస్తున్నాయి. మీ బూజు పట్టిన, చేవలేని నీటి పారుదల సిద్ధాంతాలు మాకు వద్దు. 20 సంవత్సరాల తర్వాత కూడా ఎప్పుడో 2005 లో అప్పటి రాజశేఖర్ రెడ్డితో సయ్యాటలాడిన మీ నీటిపారుదల విషయాలకు కాలం చెల్లింది

ఇలా పక్క రాష్ట్రాలకొచ్చి ప్రాంతాల మధ్య వైరుధ్యాలు పెట్టడం చాలా నీచంగానే కాదు అసహ్యంగా కూడా వుంది. వీలైతే మనుషుల్ని కలపాలి. ఇలా ఎలా విడదీద్దామా అనే పరమ నీచపు బుద్దేమిటి మీకు? మీరేమో హైదరాబాదు ఎంత పెద్దదైనా మీకేమీ అనిపించదు. ఆంధ్రా వాళ్ళు అమరావతి రాజధాని అంటే చాలు పరిగెత్తుకుని ఆంధ్రాకు వచ్చేసి, 'అమరావతి పేరుతో అదే తప్పు అంట' ! ఒక్క మాటలో చెప్పనా ..... మీ బొంద ...!

హైదరాబాదుని ఇక డెవెలప్ చెయ్యడం ఆపేద్దాం. ఆదిలాబాదులో ఇంకొక రెండో రాజధాని పెడదాం, ఆ ప్రాంతం కూడా డెవెలప్ అవుతుంది, అని హైదరాబాదు లో ఎందుకు చెప్పవు సారూ ? మీ నీతులన్నీ ఆంధ్రాకేనా ?

Enough of you and your sermons. We Andhraites can happily live even without your sermons. Please don't come here and try to divide us once again.

అవును, కొంచం ఘాటుగానే వుంది నా వ్యాఖ్యలు. నిజమే. కానీ మీరు మళ్ళీ ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి ప్రాంతాల మధ్య వైరుధ్యాలు తేబూనడం అసహ్యంగా ఉంది.

**- నీలాయపాలెం విజయ్‌కుమార్**

**(ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్)**

# భగవద్గీత బోధనలు సమానత్వం, శాంతికి మార్గం

- గవర్నర్ బండారు దత్తాత్రేయ




చండీగఢ్: అవధూత దత్త పీఠం, మైసూర్, శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి మార్గదర్శకత్వంలో కురుక్షేత్రలోని పంజాబీ ధర్మశాలలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ నిర్వహించిన సంపూర్ణ శ్రీమద్ భగవద్గీతా పారాయణ యజ్ఞం ప్రారంభోత్సవంలో 12 దేశాలకు చెందిన ఎన్నారై విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రయ పాల్గొన్నారు. కార్యక్రమంలో భగవద్గీత పఠనం నిర్వహించారు.

ఈ సందర్భంగా హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ పవిత్ర భగవద్గీత బోధనలు సమానత్వం, శాంతికి మార్గం అన్నారు. పవిత్రమైన భగవద్గీత బోధనలు అన్ని జీవుల మధ్య ఐక్యత, నిస్వార్థత, ఇతరుల సంక్షేమం కోసం అంకితభావంతో పాటు ఒకరి విధులకు కట్టుబడి ఉంటాయని బండారు దత్తాత్రేయ నొక్కి చెప్పారు.

గీతా బోధలను మానవాళి అంతటా ప్రచారం చేయడం కోసం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ చేస్తున్న కృషిని గవర్నర్ ప్రశంసించారు. కురుక్షేత్ర యుద్ధభూమిలో శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన ఈ బోధనలు నిస్వార్థ సేవ, కర్తవ్యం, కరుణ అనే విలువలను ఎత్తిచూపుతూ మానవాళికి దీటుగా నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు. కాగా, భగవద్గీతలోని 700 శ్లోకాలను సమిష్టిగా పఠించడానికి 50 దేశాలకు పైగా ఎన్నారై భక్తులు ఒకేచోట చేరడం పవిత్రమైన కురుక్షేత్రంలో ఇదే మొదటిసారి.

సంపూర్ణ శ్రీమద్ భగవద్గీతా పారాయణ యజ్ఞం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి నేతృత్వంలో జరిగింది. మొట్టమొదటిసారిగా అవధూత దత్త పీఠంతో అనుబంధించబడిన 50 దేశాల నుండి భక్తులు కురుక్షేత్ర పవిత్రమైన, దివ్యమైన నేలపై సమిష్టిగా గీతా శ్లోకాలను పఠించడానికి భారతదేశానికి తరలివచ్చారు.

# రేపు, ఎల్లుండి విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

- సమ్మేళనలు, సదస్సుల్లో పాలుపంచుకోనున్న పండితులు, రచయితలు, కవులు, జర్నలిస్టులు, ప్రచురణకర్తలు

విజయవాడ, మహానాడు: కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28, 29 శని, ఆదివారాల్లో విజయవాడ కేబీఎన్ కళాశాల ఆవరణలో ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరగనున్నాయి. మహాసభల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, గౌరవ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, అధ్యక్ష, ప్రధాన, కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జీవీ పూర్ణచందుల సారథ్యంలో అంగరంగ వైభవంగా జరగనున్నాయి.

ఈ రెండు రోజులు వివిధ వేదికలపై జరిగే సమ్మేళనలు, సదస్సులు, సభల్లో దాదాపు 400 మంది పండితులు, రచయితలు, కవులు, జర్నలిస్టులు, ప్రచురణకర్తలు పాల్గొననున్నారు. తొలి రోజు ఉదయం అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం, చెరుకూరి రామోజీరావు ప్రజావేదిక పై జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ఈ మహాసభలను ప్రారంభిస్తారు. డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత జరిగే ప్రారంభ సభలో శాసన సభాపతి సిహెచ్ అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి కె.రఘురామకృష్ణరాజు, స్థానిక శాసన సభ్యుడు సుజనా చౌదరి, ఎంపీ కేశినేని శివనాథ్, మార్గదర్శి ఎండి శైలజాకిరణ్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఆచార్య కొలకలూరి ఇనాక్, సినీగేయ కవులు సుద్దాల అశోక్ తేజ, భువనచంద్ర, జొన్నవిత్తుల, కళాశాల పాలకవర్గ కార్యదర్శి డాక్టర్ తూనుగుంట్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొంటారు.

సాయంత్రం ఇదే వేదికపై పత్రికలు, ప్రచురణలు, ప్రసార రంగాల సదస్సు జరగనున్నదని సీనియర్ జర్నలిస్టు తెలుగు భాషా పండితుడు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. ఆంధ్రప్రభ సంపాదకుడు వైయస్సార్ శర్మ అధ్యక్షత జరిగే సభలో ఈనాడు సంపాదకుడు ఎం.నాగేశ్వరరావు, ఆంధ్ర జ్యోతి సంపాదకుడు ఎన్.రాహుల్ కుమార్, విశాలాంధ్ర సంపాదకుడు ఆర్ వి రామారావు, రైతు నేస్తం వెంకటేశ్వర రావు, ఎమెస్కో సంస్థ అధినేత దూపాటి విజయకుమార్, రెంటాల జయదేవ్(సాక్షి), కొత్తపల్లి రవిబాబు (ప్రజా సాహితి), డాక్టర్ ఘంటా విజయ్ కుమార్(వార్త), మోహితా కౌండిన్య(ఆకాశవాణి - అండమాన్) ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.

సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతిరావు, అన్నవరపు బ్రహ్మయ్య, మా శర్మ, ఈతకోట సుబ్బారావు, కె.విల్సన్ రావు, కరవది సరస్వతి, బండారు రాధాకృష్ణ, బడే ప్రభాకర్, పీఎంఎస్ ప్రసాద్, గాజుల సత్యనారాయణ, నల్లూరి బాబు రావు, ఆకుల మల్లేశ్వరరావు, ఎస్వీ కృష్ణ, ఆలూరి విల్సన్, ఉప్పులూరి వెంకటకృష్ణయ్య, చలసాని వెంకట రామారావు, జంధ్యాల శరత్ బాబు, జాబిలి చాంద్ భాషా, దుగ్గరాజు స్వాతి, డాక్టర్ ఆది లక్ష్మణరావు, తంగిరాల చక్రవర్తి, మల్లాది కామేశ్వరరావు, మహమ్మద్ ఉస్మాన్ ఖాన్, మోదీ తాతయ్య, వై.శ్రీనివాసరావు, ఎస్ఎస్ సుదర్శన్, ఎస్.సన్యాసిరావు, వై.కళాసాగర్, బి.రవీంద్రాచారి, డాక్టర్ మన్నం చిన సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొననున్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 27, డిసెంబర్ 2024

# విద్యుత్ ఛార్జీలు పెంచింది జగనే... ధర్నా చేస్తుందీ వారే!

● డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎద్దేవా



దర్శి, మహానాడు: సౌర విద్యుత్ ఒప్పందాల లంచాల కేసులో అమెరికాలో అడ్డంగా ఇరుక్కున్నది కాక వైసీపీ అధ్యక్షుడు జగన్ పోరుబాట పేరిట దృష్టి మళ్లించేందుకు తిప్పలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎద్దేవా చేశారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు 13సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, దిగిపోతూ కూడా భారం వేసి, ఆ భారంపై ఇప్పుడు దొంగ దీక్షలకు దిగుతున్నారని విమర్శించారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

క్విడ్ ప్రో కోను విద్యుత్ రంగానికి కూడా విస్తరించి అడ్డగోలుగా దోచుకున్న జగన్ రాష్ట్రానికే తీరని అన్యాయం చేశారని విమర్శించారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీలపై పోరుబాట అన్న వైసీపీ నిర్ణయంపై ఆమె మండిపడ్డారు. ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి ఒక్కొక్క కుటుంబంపై సగటున రూ.4 వేలు భారం మోపారని, అయిదేళ్లలో ప్రజలపై మొత్తం రూ.20వేల కోట్లు భారం వేసింది మరిచిపోయారా అని ఆమె నిలదీశారు.



## తెలంగాణలో ముగిసిన ఉప రాష్ట్రపతి పర్యటన

● వీడ్కోలు పలికిన గవర్నర్ జిష్ణుదేవ్, మంత్రి జూపల్లి

హైదరాబాద్, మహానాడు: తెలంగాణలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ పర్యటన గురువారంతో ముగిసింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ దంపతులకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వీడ్కోలు పలికారు. కాగా బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న ఉప రాష్ట్రపతి రెండు రోజుల పర్యటనను ముగించుకొని తిరిగి ఢిల్లీకి పయణమయ్యారు.



గుంటూరు అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రం పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ - ధర్మాదాయ శాఖ రూ.1 కోటి రూపాయల నిధులతో 2 హాల్స్, 11 రూముల పనులకు శంకుస్థాపన చేసినట్టు చెప్పారు.



నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో ఈ నెల 31న జరుగు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు.ఈ నేపథ్యంలో హెలిప్యాడ్, సభాస్థలిని కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పరిశీలించారు.



## కూలిపోయిన ఈదల మద్దాలి వంతెన!

● నిలిచిపోయిన రాకపోకలు

పామర్రు, మహానాడు: పెదపారుపూడు మండలం నుండి విజయవాడ వెళ్లే మార్గం బంద్ అయింది. ఈదల మద్దాలి వద్ద వంతెన కూలిపోయింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ ట్రక్కు బోల్తా పడింది. ప్రాణ నష్టం లేకపోవడంతో అంతా ఊపిరిపించుకున్నారు. ఇదిలావుండగా, వంతెన ప్రమాదాన్ని వివరిస్తూ వాహనదారులను జనసేన పార్టీ జిల్లా నాయకుడు సందు పవన్ అప్రమత్తం చేశారు. శిథిలావస్థకు చేరుకున్న వంతెనకు మరమ్మతులు చేయాలంటూ పలుమార్లు అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారంతా ఆరోపిస్తున్నారు.

# గుంతలు లేని రహదారులే ధ్యేయం

● ఎమ్మెల్యే సత్యానందరావు

ఆలమూరు, మహానాడు: గుంతలు లేని రహదారులను సంక్రాంతి పండుగ వచ్చే ముందు ప్రయాణికులకు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు. ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ నుండి వెదురుమూడి రహదారి మరమ్మతు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ చేతకాని పాలనతో రహదారులు అధ్వానంగా మారాయన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తూ తక్షణం ప్రజా రవాణాకు గుంతలులేని రోడ్లను ప్రజలకు అందించాలని ప్రభుత్వం



నిర్ణయం తీసుకోవడం ఆ దిశగా పనులు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం రూ.26.13 కోట్లు విడుదల

● రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

అమరావతి, మహానాడు:

రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి జన వికాస్ పథకం(పీఎంజేవీకే) నిధులను సద్వినియోగం పరుచుకుని మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.26.13 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినట్టు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు గురువారం అమరావతిలో ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు.

మైనారిటీల విద్యాభివృద్ధి కోసం బాల బాలికలకు జూనియర్ కళాశాలల ఏర్పాటు, సంక్షేమ హాస్టళ్లు, కమ్యూనిటీ హాల్స్, తదితర నిర్మాణాలను చేపట్టనున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలు దగాకు గురయ్యారని, ఏ ఒక్క సంక్షేమ పథకానికి కూడా మైనార్టీలు నోచుకోలేదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేసిన పీఎంజీవీకే పథకానికి కూడా రాష్ట్ర వాటా కింద గత



ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. పైగా కేంద్రం నిధులు కూడా దారి మళ్లించడంతో మైనార్టీలకు చెందిన సంస్థల నిర్మాణాలు త్రిశంకు స్వర్గంలో నిలిచాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో వివిధ సంక్షేమ పథకాలను చేపట్టినట్టు పేర్కొన్నారు.

# లంచాల కేసు దృష్టి మళ్లించడానికే జగన్ ఛార్జీల నాటకాలు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, మహానాడు: సౌర విద్యుత్ ఒప్పందాల లంచాల కేసులో అమెరికాలో అడ్డంగా ఇరుక్కున్నది కాక వైసీపీ అధ్యక్షుడు జగన్ పోరుబాట పేరిట దృష్టి మళ్లించేందుకు తిప్పలు పడుతున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, దిగిపోతూ కూడా భారం వేసి, ఆ భారంపై ఇప్పుడు దొంగ దీక్షలకు దిగడమే అందుకు నిదర్శమని ఆయన దుయ్యబట్టారు. క్విడ్ ప్రో కోను విద్యుత్ రంగానికి కూడా విస్తరించి అడ్డగోలుగా దోచుకున్న జగన్ రాష్ట్రానికే తీరని అన్యాయం చేశారని విమర్శించారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీలపై పోరుబాట అన్న జగన్ నిర్ణయంపై గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జగన్ తీరును తూర్పార బట్టారు. మొన్నటికి మొన్న రైతు సమస్యల పేరిట పోరుబాట ఇలానే అట్టర్ ఫ్లాప్ అయిందని, అయినా ఇంకా దింపుడు కళ్లెం ఆశలతో విద్యుత్ పేరిట దీక్షలని సొంత పార్టీనేతలకే జగన్ పరీక్ష పెడుతున్నారన్నారు. రాయలసీమలో, సొంత జిల్లా



కడపలో పట్టుమని పదిమందిని ఆందోళనలకు పోగు చేయలేని వ్యక్తి ఇంకా వైసీపీ పార్టీని నడపడం, కాపాడుకోవడం కూడా అనుమానంగానే కనిపిస్తోందన్నారు.

# బీపీసీఎల్ కంపెనీ ఏర్పాటుతో జిల్లాకు మహర్దశ

● ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు, మహానాడు: నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రామాయపట్నం సమీపంలో 95 వేల కోట్ల పెట్టుబడితో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటు కానుండటం చాలా సంతోషకర విషయమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తాను ఎంపీగా ప్రాతి నిథ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ



ఏర్పాటు కావడం చాలా గర్వ కారణంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు మార్గ నిర్దేశంలో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా సాగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. ఆయన దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. అలాగే బీపీసీఎల్ కంపెనీ నెల్లూరు జిల్లాకు రావడంలో చొరవ చూపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఏపీలో చలి పులి!

అమరావతి, మహానాడు: తెలుగు రాష్ట్రాల్లో ప్రజలను చలి వణికిస్తోంది. చలి ప్రభావంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. రానున్న రెండు రోజుల్లో దీని తీవ్రత మరింత పెరిగే అవకాశముందని ఐఎండీ తెలిపింది. ఏపీలో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణలోని ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 5.9 డిగ్రీలు, హైదరాబాద్‌లో 11.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొంది.



వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా 22వ డివిజన్ అచ్చయ్య దాబా సెంటర్‌లో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, తదితరులు.

## జగన్ తప్పుల వల్లే సంక్షోభంలో విద్యుత్ వ్యవస్థ!

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, మహానాడు: జగన్ చేసిన తప్పిదాల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని, ఆయన పాలనలోనే విద్యుత్ వ్యవస్థ సంక్షోభంలోకి వెళ్ళిపోయిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. జగన్ చేసిన తప్పుల భారన్నే నేటి కూటమి ప్రభుత్వం మోస్తుందని తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. విటిపిఎస్, కృష్ణపట్నం ప్రాంతాల్లో థర్మల్ ప్లాంట్ నిర్మాణంలో జాప్యం కారణంగా ఏకంగా 12,818 కోట్ల నష్టం వాటిల్లిందని, పోలవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జాప్యంతో 4377



కోట్ల మేర నష్టం జరిగిందని అన్నారు. సెకితో ఒప్పందం కారణంగా 385 కోట్లు కాగా వడ్డీల రూపంలోనే 10 వేల కోట్లకు పైగా చెల్లించాల్సి వస్తుందని, ఇంతా చేసి ఇప్పుడు ప్రతిపక్షంలోకి రాగానే ప్రజలను మోసం చేసేందుకు ధర్నాల నాటకం ఆడుతున్నారని విమర్శించారు.



స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ కాపు నాయకుల ఆధ్వర్యంలో కోదాడ రోడ్డులో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 27, డిసెంబర్ 2024



## కోడిగుడ్లతో బీజేపీ ఎమ్మెల్యేపై దాడి!

**బెంగళూరు:** కర్ణాటక మాజీ మంత్రి, రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నేత మునిరత్న నాయుడిపై గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడి చేశారు. లైంగికదాడి కేసులో అరెస్ట్ అయి మునిరత్న బెయిల్ మీద బయటకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, వాజపేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మినగర్లో నిర్వహించిన వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుక అనంతరం మునిరత్నం తిరిగి వెళుతుండగా కొందరు వ్యక్తులు అతడిపై గుడ్లతో దాడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. మునిరత్న స్పందిస్తూ కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, అతని తమ్ముడు నన్ను చంపడానికి కుట్ర పన్నారని ఆరోపించారు.





## రూ. 25 కోట్ల విలువ చేసే భూమి కబ్జాకు యత్నం!

- **చిట్టీ పేరుతో రూ.6 లక్షలకు టోకరా**
- **అర్జీలు స్వీకరించిన రెడ్డి సుబ్రహ్మణ్యం, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి**

**మంగళగిరి, మహానాడు:** కర్నూలు జిల్లా కర్నూలు టౌన్ కు చెందిన వహిదాఖాటూన్ విజ్ఞప్తి చేస్తూ రూ. 25 కోట్లు విలువ చేసే తమ భూమిని కబ్జాదారులు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దారుణంపై అధికారులకు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. దయ చేసి తమ భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేలా చర్యలు తీసుకొని తమ భూమిని తమకు దక్కేలా చూడాలని నేడు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కల రిష్వంత్ లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- కృష్ణా జిల్లా పోరంకి గ్రామానికి చెందిన నందిపాటి వరమ్మ విజ్ఞప్తి చేస్తూ.. కంచేటి విశ్వేశ్వరయ్య అనే వ్యక్తి చిట్టిల పేరుతో తన వద్ద రూ. ఆరు లక్షలు తీసుకొని డబ్బులు తిరిగి ఇవ్వడంలేదని.. ఆమె నేతల ముందు లబోదిబో మంది. అతనిపై చర్యలు తీసుకొని తనకు డబ్బులు ఇప్పించాలని వేడు కుంది. ఎవరి వద్దకు వెళ్లినా పట్టించుకోవడంలేదని.. తనకు డబ్బులు ఇప్పించి సాయం చేయాలని ఆమె మొర పెట్టుకుంది.



- పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందిన గోనుగుంట్ల పూర్ణచంద్రరావు విజ్ఞప్తి చేస్తూ.. తన పేరున ఉన్న భూమిని సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసి తనకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని అధికారులు చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా పట్టించుకోవడంలేదని తన భూ సమస్యను పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లికి చెందిన బండి ఈశ్వర్ విజ్ఞప్తి చేతూ.. సుండి పల్లి టౌన్ నుండి ఎగువ మాలపల్లి వరకు ఉన్న రహదారి అధ్వానంగా ఉందని. ఆ రహదారిని సరిచేసి ప్రయాణికుల ఇబ్బందిని పరిష్కరించాలని అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన బండారు ఆంజనేయులు విజ్ఞప్తి చేస్తూ.. తమ వీధిలో సైడ్ కాలువ సిమెంట్ రోడ్డు లేకపోవడంతో వర్షం పడితే వీధి మొత్తం చెరువును తలపిస్తోందని..దయ చేసి సిమ్మెంట్ రోడ్డు నిర్మించి సైడ్ కాలువ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.
- గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగళకుదురులో నివాసం ఉంటున్న కొలకలూరి రమాదేవి విజ్ఞప్తి చేస్తూ.. తమకు గుంటూరులోని సంజీవనగర్ మూడోలైన్‌లో రేకుల ఇల్లు ఖాళీ స్థలం ఉందని.. దాన్ని పూనూరు నాగేశ్వర రావు, కుమారిలు కబ్జా చేశారని.. దీనిపై విచారించి తన ఇంటిని, స్థలాన్ని కబ్జా నుండి విడిపించాలని ఆమె గ్రీవెన్స్‌లో మొర పెట్టుకున్నారు.

## ఏపీని ఐటి హబ్‌గా మార్చే దిశగా మంత్రి నారా లోకేష్ అడుగులు

- **రాష్ట్రానికి క్యూ కడుతున్న దిగ్గజ ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు**
- **టైలర్ మేడ్ ప్రోత్సాహకాలతో పాలసీలకు రూపకల్పన**
- **ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5ఏళ్లలో 5లక్షల ఉద్యోగాలు లక్ష్యం**

**అమరావతి, మహానాడు:** గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం, ప్రగతిశీల ఆలోచనలతో గత ఆరునెలలుగా రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలను పరుగులు తీయిస్తున్నారు యువనేత నారా లోకేష్. రాబోయే అయిదేళ్లలో రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి లోకేష్ రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు రప్పించేందుకు అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా డీప్ టెక్ ను అభివృద్ధి చేసి తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇన్నొవేషన్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల ఫిజిక్స్ వాలాతో ఎంఓయు కుదుర్చుకున్నారు.

గత ఆరునెలలలుగా మంత్రి లోకేష్ చేసిన కృషి ఫలితంగా గూగుల్ క్లౌడ్, టిసిఎస్ వంటి దిగ్గజ కంపెనీలు రాష్ట్రంలో యూనిట్లను స్థాపించేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటికే 5వేలమందికి ఉపాధి కల్పిస్తున్న హెచ్ సిఎల్... మరో 15వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించడానికి ముందుకు వచ్చింది. మంత్రి లోకేష్ తో చర్చల అనంతరం ఫాక్స్ కాన్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అక్టోబర్ 25 నుంచి వారంరోజుల పాటు అమెరికాలో పర్యటించారు. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్‌తో సహాప్రధాన యుఎస్ నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఎపిలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు.టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్ స్కాలర్ వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు గల అనుకూలతలను వివరించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5ఏళ్లలో 5లక్షలు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

### ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో పాలసీలకు రూపకల్పన

గత అయిదేళ్లుగా రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన ఐటి రంగానికి జవసత్వాలు నింపే దిశగా మంత్రి లోకేష్ చర్యలు చేపట్టారు.ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటి, ఎలక్ట్రానిక్స్ పాలసీలను ప్రకటించారు. దేశంలో



మరే రాష్ట్రంలోని లేనివిధంగా అత్యుత్తమ ప్రోత్సాహకాలతో 2024-29 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీ కండక్టర్ అండ్ డిస్ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా సింపుల్ గవర్నమెంట్ - ఎఫెక్టివ్ గవర్నెన్స్ కోసం విధానాల రూపకల్పన చేశారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగే పనిలేకుండా యావత్ పరిపాలన వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు చర్యలు చేపట్టారు.

ఇందుకోసం గవర్నమెంట్ టు సిటిజన్ సేవలను మెరుగుపరచడానికి గూగుల్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నారు. దేశరాజధాని ఢిల్లీలో చీఫ్ ఎక్స్పీరియన్స్ ఆఫీసర్లు, ప్రధాన ఎలక్ట్రానిక్స్ కంపెనీల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో ఉన్నత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలో అమలుచేస్తున్న ప్రోత్సహకాలతో కూడిన సులభతర విధానాలను వివరించారు. సామ్‌సాంగ్ వంటి ప్రముఖ కంపెనీల ఎగ్జిక్యూటివ్‌లతో జరిపిన చర్చలు చాలావరకు ఫలవంతమయ్యాయి. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 2024 అక్టోబరు 15 నుండి 19 వరకు జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్, 2024 సందర్భంగా జరిగిన ఐటీ మంత్రుల సమావేశంలో రాష్ట్రంలో అమలుచేస్తున్న ఉత్తమ విధానాలను విశదీకరించారు.

### మంత్రి లోకేష్ చొరవతో పెట్టుబడుల వెల్లువ

కేవలం ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ పరిశ్రమలపైనే గాకుండా ఇతర భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించేందుకు మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నాలు విజయవంతమయ్యాయి. మంత్రి లోకేష్ చొరవతో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 40వేల కోట్ల పెట్టుబడులకు టాటా గ్రూప్ సిద్ధమైంది. రాష్ట్రంలో 65 వేల కోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్ల స్థాపనకు రిలయన్స్ ఎనర్జీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఆదిత్యమిట్టల్‌తో మంత్రి లోకేష్ జరిపిన వీడియోకాల్ చర్చలు ఫలించాయి. రెండుదశలుగా రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో రూ.1,40,000 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆర్సెలర్ మిట్టల్-నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ముందుకు వచ్చింది. జనవరిలో రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని నరేంద్రమోడీ అనకాపల్లి వద్ద ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేయనున్నారు.

ముంబయిలో మంత్రి లోకేష్ జరిపిన చర్చల వేదాంత అనుబంధ సంస్థ అయిన సెరెంటికీ గోల్డ్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తంచేసింది. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.60 వేల కోట్లతో 10వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులను స్థాపించేందుకు ఆ సంస్థ రంగం సిద్ధం చేసుకుంటోంది. అయిదేళ్ల తర్వాత విశాఖలో తొలిసారిగా ఎపి ఐటి అసోసియేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైన మంత్రి లోకేష్ ఐటి రంగ సమస్యలను తెలుసుకుని, సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రానికి కొత్తగా వచ్చే ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీల సులభంగా అనుమతులు, ప్రోత్సహకాలు ఇచ్చేందుకు ఎపి ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డును పునరుద్ధరించారు.

### కమ్యూనికేషన్ మెరుగుదలకు చర్యలు

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో సైతం కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు మంత్రి లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ కింద చేపట్టిన 3 ప్రాజెక్టుల కోసం మొబైల్ టవర్లు, రైట్ ఆఫ్ వే కోసం భూమి కేటాయింపులు, అనుమతులు మంజూరు చేశారు. గిరిజన, గిరిజనేతర మారుమూల ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారు. రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ అమలులో భాగంగా జిఓల జారీ రిజిస్టర్ (goir.ap.gov.in) పోర్టల్ ను పునరుద్ధరించారు. ఈ కేబినెట్ ప్రాజెక్టుని విజయవంతంగా అమలు చేస్తున్నారు.

ఏపీ ఈ ఆఫీస్ 6.0 వర్షన్ ను 7.0కి అప్‌గ్రేడ్ చేశారు. కోర్ డ్యాష్‌బోర్డ్, స్కిల్ సెన్సస్, డేటా లేక్ వంటి వాటికి అవసరమైన ఐటీ వనరులను ఏపీ స్టేట్ డేటా సెంటర్ లో అందుబాటులోకి తెచ్చారు. ఐటికి సంబంధించి అన్నివిభాగాలను ఒకే గొడుగు కిందకు తెచ్చి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ ఏజెన్సీ ఏపీఈఐటీఏని ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ లో విలీనం చేసేందుకు విధివిధానాలు ఖరారు చేశారు. ఏపీ ఐటీ అకాడమీని సైతం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌కి విలీనానికి ఏర్పాట్లు చేశారు. ఎస్ఎపీనెట్ ను ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలిలో కలిపేందుకు చర్యలు చేపట్టారు. పౌరులకు సంబంధించిన 134న రకాల సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారా అందించేలా మెటాతో కీలక ఒప్పందం చేసుకున్నారు. మంత్రి లోకేష్ చొరవ, పట్టుదల, ప్రగతిశీల ఆలోచనలతో ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ రంగాల్లో ఏడాదిలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## 20 ఏళ్ళ క్రితం... నేడు ఇదే రోజు సునామి!

- **మంగినిపూడి బీచ్‌లో 26 మంది మృత్యువాత**

క్రిస్మస్ మరుసటి రోజది.. 2004 డిసెంబర్ 26 తేదీ ఎప్పటిలాగే ఆ రోజు కూడా తెల్లవారింది.. మామూలుగానే సమయం గడుస్తుంది. ఉన్నట్లుండి జనంలో కంగారు మొదలైంది. మొదట తెలిసిన వార్త సముద్రం భీకర రూపం దాల్చి పొంగుతుందని.. ఊర్ల మీద పడిపోతుందని వార్తలు .. చిన్నపాటి వర్షం .. పెనుగాలులు లేకుండా ఉప్పెన ఏమిటని అందరూ సందేహంలో పడ్డారు. జరుగుతున్నదేమిటో ఎవరికి అర్థం కావడం లేదు. ఎవరికి తోచినట్లు వాళ్ళు మాట్లాడుతున్నారు.

ఇక భక్తిపరుల అంచనా ప్రకారమైతే ప్రజలలో పాపాలు పెచ్చరిల్లాయని.. భగవంతుడు ప్రక్షాళనం మొదలుపెట్టేరని అందుకే ఈ ఆకస్మిక జల ప్రళయం విరుచుకుపడుతుందని తేల్చిపారేశారు. మానవాళి అంతమైపోతుందని మరికొందరు తేల్చిపారేశారు. టీవీలలో ఇదే గోల ... మన ప్రాంతంలో టీవీ 9 లో నాటి జిల్లా రిపోర్టర్ సాయి విజయవాడ నుంచి ప్రత్యక్ష ప్రసారంలో ఒక అడుగు ముందుకేసి తన వార్తల ద్వారా మరింత సంచలనం కల్గించాలని, మరికొన్ని నిమిషాలలో బందరు సముద్రంలో ఐక్యం చెందుతుందని.. సముద్ర కెరటాలు ఉవెత్తున ఎగిసిపడి బందరు శివారు ప్రాంతమైన శారదానగర్ చేరుకున్నాయని ప్రజలలో మరింత భయోత్పాదం కల్గించాడాయన ..

ఇటువంటి పరిస్థితులలో వార్తలు కన్నా వదంతులు ఎక్కువ వేగంగా వ్యాపిస్తాయి. కొందరు ఆ కట్టుకథలు తీవ్రంగా తీసుకొని ఇల్లూ వాకిలి వదిలి పిల్లా పాపలతో పరుగులంకించుకొన్నఘటనలు పలు తీర ప్రాంత గ్రామాలలో నమోదైయ్యాయి. క్షేమం తెలుసుకోవడం కోసం సముద్ర తీరానికి దూరాన ఉన్న బంధు మిత్రుల నుంచి ఫోన్లు .. తక్షణమే హైదరాబాద్ వచ్చేయమని సూచనలు ఇచ్చేస్తున్నారు.. మధ్యాహ్నం దాటేసరికి టీవీలలో దృశ్యాలు మొదలయ్యాయి.. జాతీయ ఛానెల్ ఎన్డీ టీవీ మాత్రమే జరుగుతున్న ఉత్పాతం పేరు "సునామి " అని వాస్తవం ప్రజలకు తెలిపింది. యథాప్రకారం నాలిక కర్చుకొన్న మన తెలుగు చానెళ్లు మరో అవతారమెత్తి ప్రకృతి విలయానికి బలయినవారి మృతదేహాలు చూపించడం మొదలుపెట్టారు.

కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మృతుల బంధువుల ఆవేదన.. గుట్టలుగా శవాలు ఎంతటి వాళ్ళనైనా హృదయాలను



కలిచివేసే దృశ్యాలు.. మరణాల సంఖ్య ఇదమిత్థంగా తెలియకపోయినా నష్టం అపారమని చెప్పాయి. రెండ్రోజులపాటు ఇవే దృశ్యాలు టీవీ చానెళ్లలో.. 26 వ తేదీ ఆదివారం కావడంతో ఎక్కడినుంచో టూరిస్ట్ బస్సులో బందరు మంగినిపూడి బీచ్ కు ఉదయం ఎనిమిది గంటలకే విహారయాత్రకు వచ్చిన దాదాపు 26 మందిని కడిలి కబళించింది. సాధారణంగా బందరు మంగినిపూడి బీచ్ కు పర్యాటకులు ఉదయం 11 గంటల క్రమేపి పెరగడం గమనించవచ్చు. ఒకవేళ సునామి కనుక మధ్యాహ్నమో..సాయంత్రమైతే ఆ నష్టం తీవ్రస్థాయిలో ఉండి ఉండేది. ఆదివారం తెల్లవారు జామున ఇండోనేషియాలో సుమత్రా దీవుల పశ్చిమ తీరంలో సముద్ర గర్భంలో రేగిన భూకంపాల పరంపర సునామి రూపంలో మొత్తం హిందూ మహాసముద్ర తీర దేశాలన్నింటిని కదిలించివేసింది.

ఇండోనేషియా, శ్రీలంక, భారత్, థాయ్ లాండ్, సోమాలియాలతో సహా మొత్తం 14 దేశాలలో సుమారు 2,30,000 మందిని సునామి పొట్టన పెట్టుకుంది. సుమారు 30 కిలో మీటర్ల లోతులో సముద్రంలో సంభవించిన భూకంప పరిణామాలు సముద్ర కెరటాలు 30 అడుగుల ఎత్తున ఎగిరేటట్లు చేశాయి. తద్వారా తీర ప్రాంతాలు అన్ని నేలమట్టం అయ్యాయి. ఆ భూప్రకంపనలు రిక్టర్ స్కేలుపై అప్పట్లో 9 .1 గా నమోదైయ్యాయి. అప్పట్లో ఆ భూప్రకంపనలు 8 .3 నుండి 10 నిమిషాలు వరకు కొనసాగాయి. ఇటువంటి భూకంప తీవ్రతకు భూగోళం అంతా 1 నిముషం పాటు కంపించిపోయింది. అలస్కా వంటి దూర ప్రాంతంలో, మన దేశంలో తమిళనాడు తీర ప్రాంతంలో పాటు బంగ్లాదేశ్, శ్రీలంక, థాయిలాండ్, మయన్మార్ వంటి దేశాల్లో కూడా జరిగిన అపారనష్టంను అంచనా వేయడం అప్పట్లో కష్టమైపోయింది.

మన దేశంలో ఏడు చోట్ల అప్పట్లో సముద్రంలో పోటెత్తింది. ఆగ్నేయ, దక్షిణాసియా దేశాలలో ప్రజలు హాహాకారాలు చేశారు. మన రాష్ట్రమే కాకుండా తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, కేరళ, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల్లో మృత్యు తాండవం జరిగింది. అప్పట్లో దాదాపు 13,000 ఘోర మరణంకు గురైనట్టు అధికారికంగా ధ్రువీకరించినారు. జపాన్లో హిరోషిమాపై అణుబాంబు ప్రమాదం కంటే దాదాపు 1500 రెట్లు అధికమని అంచనా వేయడమైనది. అయితే అప్పట్లో జరిగిన సునామీని ముందుగా గుర్తించలేక పోవడమనేది ప్రధాన లోపం ఎందుకంటే ఇండోనేషియా తీరంలో సంభవించిన తొలి భూకంపానికి, సునామి ఉత్పాతానికి మధ్య చాల గంటల వ్యవధి ఉన్నా ఈ కల్లోలం మన దేశం వరకు వచ్చే వరకూ ఎవరు పసిగట్టలేదు.

హిందూ మహాసముద్రంలో ఈ ముప్పును గుర్తించే, హెచ్చరించే యంత్రాంగం, వ్యవస్థ లేవి లేక పోవడం వల్ల సునామిని గుర్తించలేకపోయారు. నిజానికి సునామిని గుర్తించాలంటే అంత సులభం కాదు. ఎందుకనగా సునామీని గుర్తించేందుకు ఎంతో సున్నితమైన సేన్సర్లు అవసరం. ఇక్కడ మనమంతా గుర్తుంచుకోవాల్సిన ముఖ్య విషయమేమిటంటే భూకంపం జరిగిన కేంద్ర ప్రాంతం నుండి కొన్ని వేల కిలోమీటర్లుకు సునామి జరగవచ్చు. అయితే, సునామి వచ్చే కొన్ని నిముషాల ముందు సముద్ర తీరం చాలా కిలోమీటర్లు లోపలి వెళుతుంది. అంతలోనే ఒకేసారి పెను ఉధృతితో ఉప్పెనలాగా భీకరంగా అలలతో జలప్రలయంను తలపిస్తూ తీర ప్రాంతాల మీదకు దూసుకెలుతుంది. దీనిని అనుభవంగా సునామీని గుర్తించే యంత్రాంగం ఆవశ్యకతను ప్రపంచ దేశాలు 2004 తర్వాత గుర్తించాయి.

2004 నాటికి అమెరికా సునామీని గుర్తించ గల్గినా ఏ దేశానికి ఆ విషయాన్ని తెలియజేయాలో తమకు తెలియకపోవటం వల్ల తీవ్ర నష్టం జరిగిందని వాపోయింది. దీని వల్ల ఐక్యరాజ్యసమితి " హిందూ మహా సముద్ర సునామి హెచ్చరికల యంత్రాంగం" ని నెలకొల్పేందుకు గట్టిగా కృషి చేసింది. 2006 నాటికి ఇది ఒక రూపాన్ని సంతరించుకొని, యునెస్కో సారథ్యంలో 25 సిస్మోగ్రాఫిక్ వీశాట్ కేంద్రాల అనుసంధానంగా 26 దేశాలలో జాతీయ సునామీ కేంద్రాలకు సమర్ధవంతంగా సమాచారం అందించే విధంగా యంత్రాంగం రూపుదిద్దుకొంది. పసిఫిక్ మహా సముద్రంలో "పసిఫిక్ సునామి వార్నింగ్ సెంటర్" ను సమర్థవంతంగా తీర్చిదిద్దారు.

సునామీల విషయంలో సులువైన అంశమేమిటంటే వీటిని ముందుగా పసిగడితే ముందస్తు సురక్షిత చర్యలు తీసుకొనేందుకు కొంత సమయం ఉంటుంది. 2004 సునామి అనంతరం శాస్త్ర సాంకేతిక రంగాలు వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం అయ్యాయి. దీనిలో భాగంగా సునామి ఆనవాళ్ళను గుర్తించే సెన్సర్ నెట్వర్క్, అంతర్జాతీయంగా శాటిలైట్ తో నిరంతరం నిఘా, సరియైన సమయంలో వాటిని విశ్లేషించే నిపుణుల బృందం, తదనుగుణంగా సునామి హెచ్చరికలు జారీ చేసే యంత్రాంగం, స్పందించే బృందాలు తద్వారా ప్రజలలో చైతన్యం కల్గిస్తున్నాయి. మళ్ళీ అదే ప్రాంతంలో ఇపుడు సునామి సంభవించింది.. సునామి విపత్తులో లో ప్రాణాలు కోల్పోయిన లక్షలాదిమంది అమాయకులకు నివాళి సమర్పిద్దాం!

- ఎన్.జాన్సన్ జాకబ్, మచిలీపట్నం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 27, డిసెంబర్ 2024




విజయవాడ సెంట్రల్ 21 డివిజన్‌ల పరిధిలో వాడవాడలా మాజీ శాసన సభ్యుడు, అమర జీవి వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సభలు గురువారం జరిగాయి. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వర రావు నాయకత్వంలో వివిధ డివిజన్‌ల పార్టీ, సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, రాధా రంగా మిత్రమండలి బొండా ఉమా అభిమానులు, రంగా శిష్యుల ఆధ్వర్యంలో శ్రద్ధాంజలిలు, నివాళులు, సభలు, సమావేశాలు, తదితర కార్యక్రమాలు జరిగాయి.



## అంగరంగ వైభవంగా రంగా విగ్రహావిష్కరణ

నరసరావుపేట, మహానాడు: పట్టణంలో వంగవీటి రంగా 36 వ వర్ధంతి సందర్భంగా గురువారం వి యమ్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఏలూరి ప్రసాద్, కాపు సంఘం ఆధ్వర్యంలో రంగా విగ్రహా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వంగవీటి శంతన్ పాకనాటి రమాదేవి పాల్గొన్నారు.

## వంట గ్యాస్ వాడకంలో జాగ్రత్తలు వహించాలి

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, మహానాడు: ప్రజలందరూ వంట గ్యాస్ వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. గురువారం గుజ్జనగుండ్ల



పల్లెలోని చర్చి వద్ద పుర్రె వెంకయ్య అనే వ్యక్తి ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు చెలరేగి, ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఇంటిలో సుమారు 12 మంది నివస్తున్నారు. గ్యాస్ లీకయ్యి మంటలు చెలరేగటం గ్రహించిన కుటుంబ సభ్యులు అందరూ కట్టు బట్టలతో పారిపోయారు. సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన అక్కడకు చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అధికారులతో మాట్లాడి బాధితులకు తక్షణమే పరిహారం అందే విధంగా చూడాలని ఆదేశించారు.



ప్రముఖ వ్యాపారవేత్త లింగమనేని రమేష్ కుమారుడు శ్రీనిష్ వివాహానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. వధూవరులు శ్రీనిష్, ఐశ్వర్యను ఆశీర్వదించి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు.



మంగళగిరి- తాడేపల్లి కార్పొరేషన్ పరిధి ఆత్మకూరు ప్రధాన రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## జగన్ పాపాలు నేటి విద్యుత్ వ్యవస్థకు శాపాలు!

- ప్రజలపై భారం మోపి ధర్నాలు, ర్యాలీలు చేయడం సిగ్గుచేటు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, మహానాడు: జగన్ పాపాలు నేడు శాపాలుగా మారాయి. గత ఐదేళ్లలో చేతివాటంతో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసి ఇప్పటి విద్యుత్ ఛార్జీల పెరుగుదలకు జగనే కారణమయ్యారు. విద్యుత్ వినియోగదారులపై ఇప్పుడు పడిన ట్రూఅప్ ఛార్జీలకు కర్త, కర్మ, క్రియ మొత్తం జగన్మోహన్ రెడ్డే. ఏలినాటి శని ఏడు సంవత్సరాలు ఉన్న విధంగా ఐదేళ్ల జగన్ పాపాలు నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారు. ట్రూఅప్ ఛార్జీల రూపంలో భరిస్తున్నారన్నారు. ఈ మేరకు మంత్రి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా అధికారం వెలగ బెట్టిన జగన్ రెడ్డి.. ఎడాపెడా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపి ఇప్పుడు ధర్నాలు, ర్యాలీలు చేయడం సిగ్గుచేటు. ఐదేళ్ళపాటు అవినీతి సంపాదనకు అలవాటుపడ్డ జగన్ రెడ్డి అధికారం లేకుండా ఐదు నెలలు కూడా ఉండలేకపోతున్నారని మండి పడ్డారు. ఇంకా, ఆ ప్రకటనలో ఏమన్నారంటే...

అధికారం కోల్పోయామన్న అక్కసుతోనే వైసీపీ క్యాడర్ తో నిరసన కార్యక్రమాలు చేయిస్తున్నారు. విద్యుత్ ఛార్జీల పెరుగుదలకు జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపే కారణం.

జెన్ కో విద్యుత్ ప్లాంట్ల ద్వారా యూనిట్ అయిదు రూపాయలకే విద్యుత్ వస్తుంటే... అక్కడ కొనుగోలు చేయకుండా కమీషన్ల కోసం కక్కుర్తిపడి బహిరంగ మార్కెట్ లో యూనిట్ ను రూ. 8 నుంచి రూ. 14 వరకు కొనుగోలు చేసింది వైసీపీ ప్రభుత్వం కాదా? 2022-24 మధ్య కాలంలో రెండేళ్ల విద్యుత్ ఛార్జీలను పెంచాలని ఆమోదించి ఈఆర్ సీకి పంపింది జగన్ కాదా?

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆరు నెలలకొకసారి చెప్పున 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపారు. ఒకేసారి 15 శాతం విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత జగన్ దే. వైసీపీ నేతలు కలెక్టరేట్ల ముందు ధర్నా చేయడం కాదు.. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి.

ఈ విద్యుత్ ఛార్జీలు ఎవరు పెంచారో ప్రజల సమక్షంలోనే చర్చిద్దాం. గత ఐదేళ్లు జగన్ ఇలాంటి డ్రామాలు ఆడడంవలననే ప్రజలు వైసీపీని క్రికెట్ టీమ్ గా మార్చారు. ఇలాంటి కనికట్టు మాయలు జగన్ మానుకోకపోతే ఈ సారి జగన్ ను ప్రజలు ఛెస్ ప్లేయర్ గా మారుస్తారు. 2029 నాటికి వైసీపీకి పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకరు. ఎన్నికల తర్వాత జగన్ తాడేపల్లి కొంపలో కూర్చొని ఛెస్ ఆడుకోవడమే మిగిలింది.

## వంగవీటి రంగా వ్యక్తి కాదు.. మహాశక్తి!

- రంగా విగ్రహానికి నివాళులర్పించి, పేదలకు అన్నదానం చేసిన కాపు నేతలు

మంగళగిరి టౌన్, మహానాడు: దివంగత వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి కాదని ఒక మహా శక్తి నేతలు పేర్కొన్నారు. వంగవీటి రంగా 36వ వర్ధంతి సందర్భంగా రంగిశెట్టి నరేంద్ర(బాబి) ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వంగవీటి రాధా, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసులు ఎంటీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసులు మాట్లాడుతూ వంగవీటి రంగా ఒక వ్యక్తి కాదని.. ఒక శక్తి అని అన్నారు. రంగా కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటి ఉండి వారికి అండగా నిలిచారని తెలిపారు. పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన గొప్ప వ్యక్తిని



కొనియాడారు. చిరంజీవిగా ఎప్పుడూ ప్రజల గుండెల్లో చిరకాలం జీవిస్తూనే ఉంటారని అన్నారు.

రంగా అభిమానులు దేశ వ్యాప్తంగా ఉన్నారని పేర్కొన్నారు. వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు ప్రతినిధులు గోవాడ దుర్గారావు, పల్నాటి నాగేశ్వరావు, తెలగనేని విక్కి, బల్ల శంకర్ బాబు, రంగశెట్టి శ్రావణ్, బాసిన సదాశివరావు, మొలబంటి నాని బత్తుల గణపతి నాయుడు, ఇండ్ల సత్యనారాయణ, రాఘవరపు శ్రీనివాసరావు, రంగశెట్టి పెద్దబ్బాయి తదితర నాయకులు పాల్గొన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలపై కరెంట్ చార్జీల బాదుడుపై వైసీపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి, సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు & పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్



ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, అర్చకులు మంత్రికి ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు.



నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసిన తర్వాత మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీష్ రావును బీఆర్ఎస్ లీగల్ సెల్ టీం ,పార్టీ నేతలతో పాటు కలిసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ .

## రాష్ట్ర ప్రజలపై రూ.15,485 కోట్ల ఛార్జీల మోత

- ప్రజా భాగస్వామ్యంతో శుక్రవారం రాష్ట్ర వ్యాప్త నిరసనలు
- ఛార్జీలు పెంచబోమంటూ ఎన్నికల ముందు చంద్రబాబు హామీ
- కానీ 6 నెలల్లోనే గృహ వినియోగదారులపై 55 శాతం వరకు భారం
- ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు సైతం మంగళం
- గతంలోనూ రూ.20 వేల కోట్ల సర్దుబాటు ఛార్జీల భారం
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగ నాగార్జున

తాడేపల్లి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై మోపిన రూ.15,485 కోట్ల భారాన్ని ఉపసంహరించుకునే వరకు వైయస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతుందని మాజీ మంత్రి, బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున స్పష్టం చేశారు. కూటమి పార్టీల మాయమాటలు నమ్మి అధికారం ఇచ్చిన ప్రజలపై దుర్మార్గంగా విద్యుత్ ఛార్జీల రూపంలో పెనుభారం మోపుతున్నారని మేరుగ నాగార్జున ఆక్షేపించారు.

కూటమి ప్రభుత్వ పాలనంతా 'బాదుడే బాదుడు' అన్నట్లుగా మారింది. 'ఓట్లేయండి తమ్ముళ్లూ.. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం. పైగా తగ్గిస్తాం.. నేను గ్యారెంటీ'.. అని ఎన్నికల ముందు చంద్రబాబు మాయ మాటలు చెప్పారు. అన్ని వర్గాలకు వరాలు కురిపించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు తిరక్కుండానే యథేచ్ఛగా చంద్రబాబు ఇచ్చిన మాట తప్పారు. తన నిజ స్వరూపాన్ని బట్టబయలు చేశారు. సూపర్‌సిక్స్‌తో సహా, ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. ఒక్క హామీపైనా త్రికరణ శుద్ధితో ఈ ప్రభుత్వం పని చేయడం లేదు.

విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు.

ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందేనంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యుత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తున్నారు.

నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగింది.



గతంలో టీడీపీ అధికారంలోఉండగా దాదాపు రూ.20 వేల కోట్ల సర్దుబాటు ఛార్జీలను వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి అంటగట్టి దిగిపోయింది. అయినా సరే ఆ భారాన్నంతా ప్రజలపై మోపకుండా గత ప్రభుత్వం డిస్కంలకు సకాలంలో రాయితీలు అందించింది. 2014-19 వరకు టీడీపీ సర్కారు రూ.13,255.76 కోట్లు మాత్రమే సబ్సిడీల కింద చెల్లించగా, వైయస్సార్‌సీపీ అధికారంలో ఉండగా రూ.47,800.92 కోట్లను సబ్సిడీగా అందించింది. చంద్రబాబు రైతులకు ఎగ్గొట్టిన రూ.8,845 కోట్ల ఉచిత విద్యుత్ బకాయిలను సైతం వైయస్సార్‌సీపీ ప్రభుత్వమే చెల్లించింది.

చంద్రబాబులాగా హామీలు ఇవ్వడం, చేతులెత్తేయడం, పారిపోవడం వైయస్ జగన్‌కు తెలియదు. ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, భావితరాల గురించి ఆయన ఆలోచించారు. కాగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం సబ్సిడీలు భరించకుండా వినియోగదారులపైనే ఛార్జీల భారం మోపుతోంది. విద్యుత్ ఛార్జీలపై ప్రభుత్వ నిర్ణయాలను ఎండగడుతూ, వైయస్సార్‌సీపీ రేపు (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తోంది. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తగ్గించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మేరుగ నాగార్జున వివరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 27, డిసెంబర్ 2024

## సంక్రాంతికి వస్తున్నాంలో వెంకీ గాత్రం



విక్టరీ వెంకటేష్ 'గురు' సినిమాలో తన ఎనర్జిటిక్ వోకల్స్ తో పాడిన జింగిడి జింగిడి సాంగ్ చార్ట్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మరోసారి సింగర్‌గా అలరించబోతున్నారు వెంకటేష్. ఈ సారి, సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానున్న తన మోస్ట్ అవైటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' లోని ట్రాక్‌కి తన వాయిస్‌ని అందిస్తున్నారు. రీసెంట్ గా బిహైండ్ వీడియోలో దర్శకుడు అనిల్ రావిపూడి, హీరో వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, నిర్మాత శిరీష్, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ ఎక్సయిటింగ్ డెవలప్మెంట్ ని రివిల్ చేశారు. మొదట్లో ఈ సినిమా స్పెషల్ ఫెస్టివల్ ట్రాక్ కోసం ప్రముఖ బాలీవుడ్ సింగర్‌ని తీసుకురావాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేశారు. అయితే వెంకటేష్ తనకు అలవాటైన చార్మ్ తో ఆ పాటను తానే పాడాలనే కోరికను వ్యక్తం చేశారు.వెంకటేష్ ఉత్సాహంగా అవకాశాన్ని కోరడం, అనిల్ రావిపూడి అంగీక రించడం వీడియోలో ఇంట్రస్టింగ్‌గా ప్రజెంట్ చేశారు. 'సంక్రాంతికి వస్తున్నాం'లోని ఈ వైబ్రెంట్ ఫెస్టివల్ ట్రాక్ ప్రస్తుతం ఆర్ఎఫ్‌సిలో చిత్రీకరణ జరుగుతోంది.



## మల్లేశం తరువాత నోటెడ్ ఫిల్మ్ చేయలేదు

టాలీవుడ్ హీరోయిన్, తెలుగమ్మాయి అనన్య నాగళ్ల గురించి అందరికీ తెలిసిందే. యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ తో సాఫ్ట్ వేర్ జాబ్ ను వదులుకున్న ఆమె.. మల్లేశం మూవీతో హీరోయిన్ గా పరిచయమయ్యారు. ప్రియదర్శి హీరోగా నటించిన ఆ సినిమాలో తన అందం, అభినయంతో తెలుగు సినీ ఇండస్ట్రీలో స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్నారు. హీరోయిన్ గా గ్లామర్ కంటే యాక్టింగ్ కు స్కోప్ ఉన్న పాత్రల్లోనే ఎక్కువగా కనిపిస్తున్న అనన్య.. ఇప్పుడు శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ చిత్రంతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ వెన్నెల కిషోర్ లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా.. క్రిస్మస్ కానుకగా నేడు థియేటర్లలో గ్రాండ్ గా విడుదలైంది. రీసెంట్ గా నిర్వహించిన ప్రమోషనల్ ఈవెంట్ లో అనన్య చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన ఇండస్ట్రీ ఎంట్రీ సమయంలో జరిగిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు అనన్య. తాను ఇండస్ట్రీలోకి వచ్చి ఐదేళ్లు అయిందని, మల్లేశం మూవీతో జర్నీ స్టార్ట్ చేశానని తెలిపారు. వచ్చినప్పుడు ఇంట్లో చెప్పలేదని, షూటింగ్ అయ్యాక మరికొద్ది రోజుల్లో సినిమా రిలీజ్ అవుతుందున్న టైమ్ లో రెండు నెలల ముందు చెప్పానని అన్నారు. ఆ సమయంలో అమ్మ చాలా గొడవ పెట్టినట్లు తెలిపారు. ఇన్ఫోసిస్ లో వర్క్ చేస్తున్నప్పుడు ఓ రోజు అమ్మ కాల్ చేసి తనకు జరిగిన విషయాన్ని చెప్పినట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ సాయి రాజేష్ "నీ పెంపకం అలా ఉంది అని మా అమ్మను ఓన్ రిలేటివ్స్ అన్నారని చెప్పింది. ఆ రోజు చాలా ఫీలయ్యాను. చాలా ఎమోషనల్ కూడా అయ్యాను. ఆ రోజే ఫిక్స్ అయ్యాను. ఏదో ఒక రోజు సక్సెస్ కొట్టి చూపించాలని.. అందుకు చాలా ట్రై చేస్తున్నాను. మల్లేశం తర్వాత నోటెడ్ ఫిల్మ్స్ చేస్తున్నానని నేను అనుకుంటున్నా" అని అనన్య తెలిపారు.



## ఫిబ్రవరి 28 'శబ్దం'

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7జీ ఫిల్మ్స్ శివ, ఆల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఎస్ బానుప్రియ శివ సహనిర్మాత. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ 'శబ్దం' రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 28, 2025న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ హీరో ఆది పినిశెట్టి ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. ఈ చిత్రాన్ని ముంబయి, మున్నార్, చెన్నైలోని అనేక ప్రదేశాలలో చిత్రీకరించారు. కేవలం ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసమే 2 కోట్ల రూపాయల బడ్జెట్‌తో 120 ఏళ్ల నాటి లైబ్రరీ సెట్‌ను నిర్మించారు. సంగీత దర్శకుడు థమన్ సినిమా కోసం ప్రత్యేకమైన సౌండ్ ఎఫెక్ట్స్ ,ఆర్ఆర్ చేయడానికి హంగేరీకి వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు.

## ఘనంగా పరుచూరి రామకోటేశ్వరరావు, కొత్తపల్లి గీత తనయుడు వివాహం

పరుచూరి రామకోటేశ్వరరావు, కొత్తపల్లి గీత దంపతుల తనయుడు అభినయ్ తేజ్, మాధవి, కోటపాటి సీతారామరావు గారి పుత్రిక అక్షత వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. హైదరాబాద్ జేఆర్ సీ కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలో



కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. డిసెంబర్ 25వ తేదీ బుధవారం రాత్రి 12.37 నిమిషాలకు సుముహూర్తంలో అభినయ్ తేజ్, అక్షత వేదమంత్రాల సాక్షిగా వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. అభియన్ తేజ్, అక్షత వివాహ వేడుకలో అతిథులుగా కేంద్ర న్యాయశాఖ మంత్రివర్యులు అర్జున్ రామ్ మేఘ్వాల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు హెూంమంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, రుడా(రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ పురంధేశ్వరి, విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జీసీసీ ఛైర్మన్ శ్రవణ్ కుమార్, బీజేపీ నాయకులు లక్ష్మణ్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, రచయిత, ఎంపీ విజయేంద్రప్రసాద్, యాక్టర్స్ వడ్డే నవీన్, తరుణ్, శ్రీకాంత్, నవీన్ చంద్ర, శివ బాలాజీ, డైరెక్టర్స్ దశరథ్, హరీశ్ శంకర్, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## సంక్రాంతి క్లాష్... మామూలుగా లేదుగా?

సంక్రాంతి పండుగ అంటేనే తెలుగు వాళ్ళకు పెద్ద పండుగ. ఇక ఈ పండుగకు కొత్త సినిమాల విడుదల జోరు కూడా ఎక్కువగానే ఉంటుంది. అందులోనూ టాలీవుడ్ లో ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న హీరోల వరకూ.. అందరూ ఛాన్స్ దొరికితే చాలు ఈ సీజన్ లో పోటీ పడడానికి వెనకాడరని చెప్పాలి అందరితో మేముండాలి అని రిలీజ్ స్లాట్ కోసం ప్రతి ఒక్కరూ ట్రై చేస్తుంటారు. ప్రతీ ఏడాదిలానే 2025 పండుగ కోసం గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాకపోతే ఈసారి పొంగల్ సినిమాలపై క్లారిటీ రావడం లేదు. ఏయే చిత్రాల మధ్య ఫైనల్ గా బాక్సాఫీస్ ఫైట్ ఉంటుందనేది సరిగా క్లారిటీ రావడం లేదు. ఇప్పటికైతే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'.. నటసింహం నందమూరి బాలకృష్ణ NBK 109' సినిమాలు సంక్రాంతికి విడుదల అవుతాయనే స్పష్టత వచ్చింది.

విక్టరీ వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం'.. యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య 'తండేల్' చిత్రాలు కూడా ఫెస్టివల్ రేసులో దిగాలని చూస్తున్నాయి. పొంగల్ సీజన్ లో నాలుగు సినిమాలకు ప్లేస్ ఉంటుంది. కాకపోతే ఒకే బ్యానర్ నుంచి రెండు చిత్రాలు వస్తాయా?, సంప్రదాయ నిర్మాణ సంస్థలు టఫ్ ఫైట్ లో పందేలు వేస్తారా? అనేదే ఆసక్తికరంగా మారింది.

హీరో రామ్ చరణ్, డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో భారీ బడ్జెట్ తో 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని రూపొందిస్తున్నారు నిర్మాత దిల్ రాజు. ఇటీవల కాలంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ నుంచి వస్తోన్న పెద్ద సినిమా.. మైలురాయి 50వ చిత్రం. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్రాంతికే విడుదల చెయ్యాలని, 'విశ్వంభర'ను కూడా వాయిదా వేయించారు. ఇప్పటికైతే చరణ్ సినిమాపై పెద్దగా బజ్ లేదు.

కానీ దీపావళికి వచ్చే టీజర్‌తో అంచనాలు క్రియేట్ అవుతాయని భావిస్తున్నారు. మరోవైపు సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ లో బాలయ్య, బాబీల కాంబోలో NBK 109' చిత్రాన్ని నిర్మిస్తున్నారు ఎస్. నాగవంశీ. టైటిల్ అనౌన్స్ చేయకుండానే పెద్ద పండక్కి రాబోతున్నట్లు తెలిపారు. దీనికి దిల్ రాజు మేజర్ డిస్ట్రిబ్యూటర్ గా ఉన్నారు. ఎక్కువ శాతం థియేటర్లు గేమ్ చేంజర్, బాలయ్య సినిమాలకు కేటాయించాల్సి ఉంటుంది. వీటికి తోడుగా 'సంక్రాంతికి వస్తున్నాం' కూడా వస్తే థియేటర్ల సమస్య రావడమే కాదు, అన్ని సినిమాల ఓపెనింగ్స్ మీద ప్రభావం పడుతుంది. అందుకే వెంకీ మూవీ వెనక్కి తగ్గే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ఇక అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్ లో చైతన్య, చందూ మొండేటి కాంబినేషన్ లో 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. దాదాపు రూ. 80 కోట్ల భారీ బడ్జెట్ తో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా చుట్టూ మంచి బజ్ వుంది. దీన్ని వచ్చే సంక్రాంతికి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే మెగా వర్సెస్ నందమూరి వర్సెస్ అక్కినేని




హీరోల మధ్య బాక్సాఫీస్ ఫైట్ ఇంట్రెస్టింగ్ గా మారే అవకాశం ఉంటుంది.

ఒకవేళ 'తండేల్' రాకపోతే మాత్రం పోటీ అంత ఆసక్తికరంగా ఉండకపోవచ్చు. ఎందుకంటే రామ్ చరణ్ తో సీనియర్ హీరో బాలకృష్ణ పోటీ బాక్సాఫీసు దగ్గర హెూరాహెూరీగా సాగుతుందని అనుకోలేం. చరణ్, చైతన్య లాంటి యంగ్ జనరేషన్ స్టార్స్ మధ్య ఫైట్ జరిగితే ఈ సంక్రాంతి పోరు కాస్త ఎక్సైటింగ్ గా ఉంటుంది. కాకపోతే రామ్ చరణ్ సినిమాకి పోటీగా అల్లు అరవింద్ నిర్మిస్తున్న చిత్రాన్ని రిలీజ్ చేస్తారా? అనే ప్రశ్నలు కూడా వస్తాయి. 'తండేల్' సినిమా కోసం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో మూడు డేట్లు పరిశీలిస్తున్నారు. ఎక్కువ శాతం జనవరిలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ ధరకు డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది.

ఆల్రెడీ ఓటీటీ స్లాట్ బుక్ అవడంతో, జనవరిలోనే విడుదల చెయ్యాలని ఒత్తిడి చేస్తున్నారట. ఒకటి రెండు రోజుల్లో రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు. 'తండేల్' చిత్రాన్ని సంక్రాంతికే రిలీజ్ చెయ్యాలని అభిమానులు కోరుకుంటున్నారు. రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' తో క్లాష్ కు వెళ్తే, నాగచైతన్య సినిమాకే ప్లస్ అవుతుందని అంటున్నారు. పోయిన పండక్కి 'గుంటూరు కారం', 'హను-మాన్' సినిమాల మధ్య జరిగిందే, మళ్ళీ రిపీట్ అయ్యే అవకాశాలు ఉంటాయని అభిప్రాయపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అధిక టికెట్ రేట్లు, బెనిఫిట్ షోలకు అనుమతి ఉంది కాబట్టి.. మంచి ఓపెనింగ్స్ కు ఎలాగూ డోకా ఉండదు. అదే పాజిటివ్ టాక్ వస్తే కలెక్షన్లకు తిరుగుండదు. అందుకే 'తండేల్'ను ఫెస్టివల్ రేసులో నిలపాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. మరికొందరు మాత్రం 'గేమ్ ఛేంజర్'తో క్లాష్ కు వెళ్ళడం రిస్క్ అవుతుందేమో అనే కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే ఎంతైనా శంకర్‌లాంటి దర్శకుడిని తట్టుకుని నిలబడాలంటే కాస్త కష్టమేమరి. అదే విధంగా ఓ పక్క దర్శకుడు కోణంలో ఆలోచిస్తే గేమ్‌ఛేంజర్ పెద్ద చిత్రమే అయినప్పటికీ ఎన్నో వాయిదాల తరువాత ఈ చిత్రం విడుదలవడం.. చాలా లాంగ్ గ్యాప్ తీసుకోవడంతో ఓ వర్గం ప్రేక్షకులు కొంత అసహం కూడా వ్యక్తం చేస్తున్నారు.

ఇకపోతే తండేల్ విషయానికి వస్తే చందూమొండేటి ఆల్రెడీ కార్తికేయ చిత్రంతో మంచి హైప్ తెచ్చుకున్న విషయం తెలిసింది. ఇక సంక్రాంతి బరిలో చివరికి సక్సెస్‌బరిలో ఎవరు ఉంటారో వేచి చూడాలి మరి.



## "అనగనగా ఒక రాజు" ప్రీ వెడ్డింగ్ టీజర్

యువ సంచలనం నవీన్ పొలిశెట్టి మూడు వరుస ఘన విజయాలతో తెలుగునాట ఎంతో పేరు సంపాదించుకున్నారు. అనతికాలంలోనే అన్ని వర్గాల ప్రేక్షకుల మనసు గెలిచిన కథానాయకుడిగా నిలిచారు. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న యంగ్ స్టార్ లలో నవీన్ ఒకరు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆయన సంవత్సరం పాటు నటనకు దూరమయ్యారు. ఇప్పుడు పూర్తిగా కోలుకొని, తన నూతన చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. నవీన్ పొలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్‌ను నిర్మాతలు ఆవిష్కరించారు. నవీన్ పొలిశెట్టి మాదిరిగానే ఈ వీడియో ఎంతో ప్రత్యేకంగా మరియు పూర్తి వినోదాత్మకంగా ఉంది. ప్రీ వెడ్డింగ్ వీడియోలో నవీన్ పొలిశెట్టి పోషించిన రాజు పాత్ర తన వివాహానికి సిద్ధమవుతున్నట్లు చూపించారు. రాజు గారి పెళ్ళి అంటే ఎలా ఉండాలి? అంటూ భోజనాల దగ్గర చమ్మక్ చంద్ర చేసిన హడావుడి నవ్వులు పూయించింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 27, డిసెంబర్ 2024


## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో

